# వరంగల్ వార్త



వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 20, మార్చి 2024 | 16 పేజీలు


## మైనర్‌కు బైక్ ఇచ్చిన.....
# తండ్రికి జైలు..



**వరంగల్, ప్రభాతవార్త :** మైనారిటీ తీరని కుమారుడికి బైక్ ఇచ్చిన తండ్రికి రెండు రోజుల శిక్ష విధించారు. వివరాలు.. ఈనెల 8వ తేదీన హనుమ కొండ తెలంగాణ జంక్షన్ వద్ద తనిఖీలు చేస్తున్న ట్రాఫిక్ సిబ్బందికి మహబూ బాబాద్ జిల్లా మరిపెడ చిన్న గూడురుకు చెందిన 14 ఏళ్ల బాలుడు బైక్ నడుపుతూ పట్టుబడ్డాడు. బాలుడికి

పేజీ...



**రంజాన్ వేళలు**

ఇఫ్తార్
సా॥ 06 : 33

సహర్
ఉ॥ 05 : 07

# 'వర్ణం' ఇదేమి విచిత్రం




వివరాలు 9 లో..

- 'గూడు' కట్టిన అవినీతి
- నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం
- సెట్‌బ్యాక్ లేదు.. నిబంధనలు పాటించరు
- అనుమతి ఒకలా, నిర్మాణం మరోలా....
- రోడ్డుపై వాహనాల పార్కింగ్
- నోటీసులకే పరిమితం. చర్యలు శూన్యం
- అధికారుల పార్టీ నేతల అండ దండలు
- చర్యలకు వెనుకాడుతున్న అధికారులు

**అక్రమ నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం..నిబంధనలకు మించి నిర్మాణం చేపడితే నోటీసులు ఇచ్చి సదురు నిర్మాణాన్ని నేలమట్టం చేస్తాం' ఇది గ్రేటర్ వరంగల్ బల్దియా టౌన్‌ప్లానింగ్ అధికారులు, కమిషనర్ చెప్పే మాట.. కానీ, క్షేత్ర స్థాయిలో మాత్రం కాసులకు కక్కుర్తి పడుతూ అక్రమార్కులకు, ప్రజాప్రతినిధులకు అధికారులు కొమ్ముకాస్తున్నారు. నిత్యం వేలాది మంది తిరిగే వరంగల్ చౌరస్తాలో నిబంధనలకు విరుద్ధంగా షాపింగ్ మాల్ నిర్మాణంతో ప్రజల ఇబ్బందులు 'వర్ణం'తీతం.. ఈ అక్రమ నిర్మాణమని పడగొట్టమంటూ చెప్పిన వారే నిలబెట్టండి అంటూ అండదండలు ఉన్నాయంటే అక్రమం నిర్మాణం చేసిన బడా వ్యాపారీ సదురు అధికారులు, ప్రజాప్రతినిధులకు ఏస్థాయిలో ప్రసన్నం చేసుకున్నారో అర్థమవుతుంది.**

**వరంగల్, ప్రభాతవార్త :** వరంగల్ గ్రేటర్ మునిసిపాలిటీలో అవినీతి 'గూడు' కట్టుకుంది. వరంగల్ చౌరస్తా జంక్షన్‌లో నాలుగు రహదారుల కలయిక.. అటు రైల్వే స్టేషన్.. ఇటు బట్టల బజారు.. పోచమ్మమైదాన్‌కు మరో వెళ్లే రహదారి..ఈ నాలుగు జంక్షన్ మధ్యలో అక్రమం నిర్మాణం చేసి షాపింగ్‌మాల్ నిర్వహిస్తున్నారు. అనుమతి పొందే సమయంలో ఇచ్చిన భవన నమూనాలకు.. చేపట్టిన నిర్మాణాలకు పొంతన కుదరడం లేదు. నిబంధనలు మేరకు సెట్‌బ్యాక్‌లు పాటించడం లేదు. రోడ్డు, డ్రైయినేజీలను సైతం ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారు. వాహనాలు నిలపడానికి స్థలం లేక రహదారులే పార్కింగ్ అడ్డాగా మారింది. అక్రమ నిర్మాణాలను నియంత్రించాల్సిన గ్రేటర్ టౌన్‌ప్లానింగ్ అధికారులు, సిబ్బంది పట్టించుకోకపోవడంతో ట్రాఫిక్ సమస్య జఠిలంగా మారుతోంది. కాగా, బల్దియా అధికారులు నిర్మాణం జరుగుతున్నప్పుడు ఎందుకు పట్టించుకోలేదు..నిర్మాణం పూర్తయి వ్యాపారం జరుగుతున్న సందర్భంగా నిర్మాణాన్ని పడగొట్టాలని అధికార పార్టీ ప్రజాప్రతినిధులు ఒత్తిళ్ల తెచ్చారంటే అసలు ఏమి జరిగిందనేది వరంగల్ టౌన్‌లో టాక్ ఆఫ్‌ది టౌన్‌గా చర్చ జరుగుతోంది.

# బెదిరించేశాఖ... వసూళ్ళలో కేక



వివరాలు 2 లో..

- ఆటోఅన్నల నోళ్ళు మూపించి
- రైతన్నలకూ అల్టిమేటంజారీచేసి..
- చిరువ్యాపారులకూ టార్గెట్ ఫిక్స్‌చేసి జనజాతరలో
- ఓ అధికారి కలెక్షన్ల వేట
- ఒక్కరినీ వదలకుండా ..
- వసూళ్ళలో తగ్గకుండా...
- సిబ్బందికి టోకరాపెట్టి..
- భారీగా ముడుపులు పట్టి
- నిఘా కళ్ళల్లో నీళ్ళు కొట్టి....
- జాతరమాటన లక్షల్లో వెనకేసి..

**వసూళ్ళ రికార్డులు కొల్లగొట్టి...**
**భారీగా లాభపడ్డ ప్రముఖశాఖ అధికారి**

జ(వ)నజాతర...దనజాతరగా మారింది.ప్రపంచవ్యాప్తంగానే ప్రసిద్ధిగాంచిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతర భక్తుల కోర్కెలు తీర్చేవేదిక...ఆదివాసీ సాంప్రదాయానికి ప్రతీక...దేశంలోనే అతిపెద్దస్థాయిలో జరిగే గిరిజన పండుగ....అలాంటి జాతరకు మరో కోణంకూడా ఉంది.ఇక్కడ అవినీతి పరులకు,దోపిడీదారులకు,కలెక్షన్‌కింగ్స్ కు లక్షలు కోట్లు దండుకునే అవకాశంకూడా ఉంది.జాతర మాటున అవినీతిగ్యాంగ్‌చేసే దోపిడి పాపానికి ప్రతీకగా నిలుస్తోంది.

**ప్రభాతవార్త ములుగుబ్యూరో:**

ములుగుజిల్లా తాడ్వాయి మండలంలో కోట్లమంది భక్తులు దర్శించుకునే సమ్మక్క సారక్క జాతర తెలంగాణ ముఖచిత్రాన్ని ప్రపంచానికి పరిచయం చేస్తోంది.ప్రతీరెండేళ్ళకు ఒకసారి జరిగే ఈజాతరకు ఏర్పాట్ల కోసం తెలంగాణ ప్రభుత్వం వెనకాముందు ఆలోచన చేయకుండా కోట్లునిధులు



# ప్రభుత్వ ఆదేశాలు బేఖాతర్

16 పేజీలో



- భగభగమంటున్న వేసవిలో తరగతుల నిర్వహణ
- గదిలో వేడితో ఉక్కిరిబిక్కిరి అవుతున్న విద్యార్థులు
- చూసిచూడనట్టు వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులు

**మహబూబాబాద్, ప్రభాతవార్త**

రాష్ట్రప్రభుత్వం ఎండ వేడిమి దృష్ట్యా ఈ నెల 15 నుండి రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకే ఒక్కపూట బడులు నిర్వ హించాలని ఆదేశాలు

# వర్ధన్నపేట ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా..

2 పేజీలో

**- మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:**

వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటానని ప్రజల

# బెదిరించేశాఖ, వసూళ్ళలో కేక

మొదటి పేజి తరువాయి :

ఖర్చుచేస్తోంది. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా రాజీలేని వసతులు కల్పించేదిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. భక్తుల సౌకర్యంకోసం ప్రభుత్వం కోట్లు మంజూరీచేస్తే ఆయా సొమ్ములను దొడ్డిదారిలో కైంకర్యంచేసి భారీగానే వెనకేసుకున్న కొందరు అవినీతి అధికారుల చరిత్రలుకూడా జాతర సాక్షిగా ఉంటాయి. అయితే ప్రభుత్వం మంజూరీ చేసిన కోట్లాది రూపాయిలను లెక్కల్లో బొక్కలు చూపించి నొక్కేసేందు ప్రత్యేకించి కొన్నిశాఖలు ఉండగా, జాతర మాటున సొంత ఎజెండాలను అమలుచేసి సొమ్ములు గుంజే అధికారులూ కొందరు ఉన్నారు. వనజాతరను దనజాతరగా మార్చేస్తున్న కొన్నిశాఖలకు చెందిన అవినీతి అధికారుల వల్ల మేడారం జాతర విశిష్ఠతకు భంగంవాటిల్లే పరిస్థితి వచ్చిందనేది జగమెరిగిన సత్యం. ఈ జాతరలో అభివృద్ధి మాటునసాగే అవినీతి తంతులో రాజకీయాల ప్రాభల్యం అధికంగానే ఉంటోంది. జాతరలో కోట్లాది రూపాయిలు వెచ్చించి చేస్తున్న పనుల్లో జరిగే అక్రమాలు బహిర్గతమే అయినప్పటికీ వాటిని పట్టించుకునే నిజాయితీ, నిక్కచ్చిగా పనిచేసే ఉన్నతస్థాయి అధికారులు లేకపోవడంవల్ల అక్రమాలు రాజ్యమేలుతున్నాయి. అయితే ఇక్కడ అక్రమాలకు పాల్పడే అక్రమార్కులు వారికి సహకరించే ఉన్నతమైన స్థాయిల్లో ఉండే అధికారులకు రాజకీయం అండగా ఉంటోంది. దీంతో వారి అవినీతి దందాకు అడ్డుచెప్పేవారు ఉండరు. సమ్మక్కసాక్షిగానే విలువలు వదిలేసి జాతరను వేదికగా చేసుకొని అవినీతి పరులు దర్జాగానే సంపాదించుకొని సెటిల్ ఐపోతున్నారు. ఐతే రాజకీయ అండతో పనిలేకుండానే స్వయంప్రకాశశక్తిని కలిగిఉండేలా కొన్ని ప్రధానమైన శాఖలు కూడా ఈ జాతరలో తమ కలెక్షన్లవేటకు పదునుపెట్టాయి. అలాంటి స్వయంప్రతిపత్తిని కలిగిన ముఖ్యమైన శాఖకు చెందిన ఒక అధికారి జనజాతరకు దనజాతరగా మార్చేసుకున్నారనే ప్రచారం సాగుతోంది. పాలనా పరంగా ఎన్నో ప్రభుత్వశాఖలు ఉన్నప్పట్టికీ ఓ రెండుమూడు శాఖలకు చెందిన అధికారులకు సమాజంలోని అన్నివర్గాలు భయపడే పరిస్థితి ఉంటోంది. ఆశాఖలతో నిత్యం పనుల ఉంటాయనే భయంతో వారికి ఎదురుచెప్పే దైర్యం చేయలేనిదుస్థితి ఉంటోంది. జరిగేది తప్పని తెలిసినా దానివల్ల తామే నష్టపోతున్నామని తెలిసినా ఆశాఖలకు ఎదురుచేప్పే ధైర్యం ఎవరూచేయలేరు.. ప్రజల్లో నెలకొన్న ఆ పిరికితనాన్నే ఆసరాగా చేసుకొని భయపెట్టే శాఖకు చెందిన అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరించుకుంటూ పోతున్నారు.. మేడారం జాతరలో కూడా ఓ బెదిరించే శాఖకు చెందిన అధికారి అవినీతి కలెక్షన్లలో రికార్డులు బద్దలు కొట్టారట. జాతర సమయంలో వందలాది ఆటోలు వివిదప్రాంతాలనుండి జాతరలో తిప్పేందుకు వస్తాయి. తెలంగాణలోని ములుగజిల్లాతోపాటు మహబూబ్‌బాద్, వరంగల్, జగిత్యాల, హైదరాబాద్, కరీంనగర్, పెద్దపెల్లి ఖమ్మం, మణుగూరు తదితర ప్రాంతాలనుండి వచ్చిన ఆటోలనుండి సదరు అధికారి భారీగా ముడుపులు స్వీకరించారట. అధికారులనుండి వచ్చే వేదింపులను భరించడంకంటే ఎంతోకొంత సమర్పించుకుంటే పోతోందిలేఅని ఆటోవాలాలు అధికారికి ముడుపులు ఇచ్చి ప్రయాణికులనుండి వాటిని రికవరీచేసుకున్నారట. ఆ అధికారి కలెక్షన్ల వ్యహారంపై ఆటో అన్నలు జాతరలోనే మద్యందుకాణాలు, పార్కింగ్ ప్రాంతాల్లో ముచ్చటించుకోవడంతో



ఈ విషయంలో చర్చల్లోకివచ్చింది. ఐతే అధికారికి ఎదురుచెప్పలేక, నిజం నిర్భయంగా బహిర్గతంచేయలేక పాపం ఆటో అన్నలు ఆ విషయాన్ని గుట్టుగానే ఉంచే ప్రయత్నం చేస్తున్నా అక్కడక్కడా అప్పుడప్పుడూ సాగే చర్చల్లో మాత్రం నోరుజారుతన్నారు. అయితే అధికారి వసూళ్ళ వ్యవహారం ఆశాఖలోసైతం లుకలుకలకు దారితీస్తోంది. సిబ్బందిని విస్మరించి వసూళ్ళన్నీ అధికారిజేబులోనే వేసుకోవడంతో క్రిందిస్థాయి ఉద్యోగులు చెవులుకొరు క్కుంటున్నారట. ఇదే అధికారి మేడారం పరిసరప్రాంతాల్లోని రైతులను సైతం వదలడంలేదట. జాతర సంధర్భంగా భక్తుల సౌకర్యాలకోసం చేసే ఏర్పాట్ల నిమిత్తం మేడారం, ఊరట్టం, నార్లాపురం, వెంగలాపురం మరోకొన్ని ప్రాంతాల్లో ఉన్న పంటపొలాలకు సంబందించిన గట్లను తొలగించే పనుల కోసం నిధులు మంజారీ అయ్యాం ఐ. అందుకోసం గట్లు సదునుచేయబడ్డ పొలాలకు సంబందించి సంబందిత రైతులకు ప్రభుత్వం పరిహారం ఇస్తోంది. రైతులకు ఆపరిహారం వచ్చిందని తెలుసుకున్న ఈ అధికారి రైతుల పరిహారంనుండి తనకు వాటా ఇవ్వాలంటూ అల్టిమేటంజారీచేసారట. దీంతో రైతులు లబోదిబోమంటున్నారట. జాతరలోని చిరువ్యాపారులకు సైతం కలెక్షన్లకు సంబందించిన టార్గెట్‌ను ఫిక్స్‌చేసారని ప్రచారం జరుగుతోంది. ఇలా ఎవ్వరినీ వదలకుండా సదరు అధికారి చేసిన వసూళ్ళతంతు ఇప్పటికే ఆప్రాంతంలో చర్చలు దారితీస్తోంది. అయితే నిఘావిభాగాలకు మాత్రం ఈ వ్యవహారంపై శ్రద్దలేకపోవడం అనుమానాలకు తావివస్తోంది.

**నిఘా మేల్కొని నిగ్గు తేలిస్తే....**

అవినీతి అధికారుల నిగ్గుతేల్చే చిత్తశుద్ది నిఘా విభాగానికి ఉంటే ఈ వ్యవహారంలో లోతుగా విచారణ చేస్తే అసలు విషయం వెలుగులోకి వస్తోంది. వివిద ప్రాంతాలనుండి ఆటో వాలాలను విచారించే ప్రయత్నంచేస్తే ఏస్థాయిలో వసూళ్ళు జరిగాయే బహిర్గతం అయ్యే అవకాశాలు ఉంటాయి. ములుగు జిల్లా వాళ్ళు చెప్పేధైర్యం చేయకున్నా బయటప్రాంతం నుండి వచ్చినవారిని విచారిస్తే నిజాలు తెలిసేఅవకాశాలు ఉంటాయి. కేవలం భయపెట్ట గలమనే ఆయుదాన్ని వాడుకొని రైతుల సొమ్ములు కూడాతినే ప్రయత్నం చేయడం నిజంగా అమానవీయం. రైతులు, చిరువ్యాపారులు, బ్రతుకుతెరువు కోసం పోరాడే ఆటోవాలాలను భయాందోళనకు గురిచేయడం నిజంగా దారుణమనే చెప్పాలి. దీనిపై నిఘావిభాగం ధృష్టిపెట్టాలి. రాజకీయం ఇందులో జోక్యం చేసుకోకూడదు. అలాంటి అధికారులకు మద్దతు ఇవ్వకూడదు.

# వర్దన్నపేట ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా

మొదటి పేజి తరువాయి :

వర్దన్నపేట నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటానని ప్రజల సంక్షేమమే బిఆర్ఎస్ పార్టీ ద్యేయమని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. హన్మకొండ బాలసముద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ హన్మకొండ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ అధ్యక్షతన నిర్వహించిన వర్దన్నపేట నియోజకవర్గ ముఖ్య నాయకులు విస్తృత స్థాయి సమావేశంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, బిఆర్ఎస్ వంరగల్ ఎంపి అభ్యర్థి కడియం కావ్యలతో కలిసి ముఖ్య అతిథిగా కడియం పాల్గొని మాట్లాడుతూ వర్దన్నపేట నా సొంత నియోజకవర్గం అయినా ఇన్ని రోజులు కార్యకర్తలకు దగ్గరగా రాలేకపోయాను. పార్టీ కట్టుబాట్లకు కట్టుబడి దూరంగా ఉన్నానని, ఈ రోజు నా కూతురుకు ఓటు వేయమని అడగడానికి మీ ముందుకు రాలేదని, నా పార్టీ కుటుంబ సభ్యులకు భరోసా కల్పించేందుకు వచ్చానన్నారు. కడియం శ్రీహరి వర్దన్నపేట ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు. పార్టీ అవసరాలను బట్టి కార్యకర్తల అవసరాలను బట్టి ఎక్కడికైనా రావడానికి సిద్దంగా ఉంటానన్నారు. ఆరూరి రమేష్‌కు పార్టీ చేసిన అన్యాయం ఏమిటని ప్రశ్నించారు. రెండు సార్లు ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చిందన్నారు. గడిచిన పదేండ్లలో పార్టీని కొంత నిర్లక్ష్యం చేసిన మాట వాస్తమే. పార్టీ నిర్మాణంలో జరిగిన పొరపాట్లను సవరించుకుందామన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో ఖచ్చితంగా ఎగిరేది గులాభి జెండానే అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలలో అసలు హామీలే నెరవేరలేదన్నారు. నా రాజకీయ జీవితం తెరిచిన పుస్తకమన్నారు. నేను ఎవరికి మోసం చేయలేదన్నారు. ఎవరికి ద్రోహం చేయలేదన్నారు. నేను ఎంత నిజాయితీగా పనిచేసానో నా బిడ్డ కూడా అంతే నిజాయితీగా పనిచేస్తుందన్నారు. ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు. అన్ని వేళలా అందుబాటులో ఉంటామన్నారు. వర్దన్నపేట నియోజకవర్గానికి నేను ఇంచార్జిగా ఉంటానన్నారు. త్వరలోనే నియోజకవర్గ కమిటీ వేసుకుందామన్నారు. పార్టీని కాపాడుకుందా. కార్యకర్తలను కాపాడుకుందామన్నారు. అందరు కలిసి కట్టుగా చేసి గులాభి జెండాను ఎగురవేద్దామన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి కడియం కావ్యను గెలిపించుకోవాలన్నారు.



## రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పోరేషన్ చైర్మన్‌కు సత్కారం

విద్యావిభాగం, మార్చి19, ప్రభాతవార్త:-



సామాన్య రైతు కుటుంబంలో జన్మించి ఉన్నత విద్యను అభ్యసించి గ్రానైట్ వ్యాపారంలో రాణించి, రాష్ట్ర చిన్నతరహా పరిశ్రమల అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహించి ఎందరికో సుపరిచితులైన రాయలనాగేశ్వరరావు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్‌గా ఎన్నికైన శుభ సందర్భంగా న్యూవిజన్ విద్యాసంస్థల చైర్మన్ సిహెచ్. జి. కె. ప్రసాద్, శ్రీమంతా గ్రూప్స్ చైర్మన్ పుసులూరి నరేందర్ వారిని కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి కోటేశ్వరరావు, కిషన్‌రావులు పాల్గొన్నారు.

## సిపిఐ సీనియర్ నాయకుడు మృతి

కార్పొరేషన్, మార్చి19, ప్రభాతవార్త:-




నగర పాలక సంస్థ పరిధిలో రామన్నపేట 60వడివిజన్‌కు చెంది న సిపిఐ సీనియర్ నాయకుడు గుడవర్తి ఎర్రయ్య(76) ఆనా రోగ్యంతో ఇంటి వద్ద మంగళవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న జిల్లా కార్యవర్గ సభ్యులు సింగు నర్సింహారావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు బోజెడ్ల సూర్యం మృతదేహన్ని సందర్శించి ఎర్రజెండా కప్పి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో పార్టీ ఎదుగదలకు అయన చేసిన సేవలను కొనియాడారు. ఎన్ని ఒడిదుడు కులైనా తట్టుకొని పార్టీకి అండగా ఉన్నారు. ఇటువంటి వ్యక్తి మృతి చెంద డం పార్టీకి తీరని లోటని వారు పేర్కొన్నారు. ఆయన కుటుంబానికి సిపిఐ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. మృతుడికి భార్య ముగ్గురు కుమారులు ఉండగా వారందరు పార్టీలో క్రీయాశీలకంగా కొన సాగు తున్నారు. నివాళులు అర్పించిన వారిలో సిపిఐ నాయకులు పిట్ల కృష్ణ మూర్తి, నూనె శశిధర్, బోడ వీరన్న, టి. కృష్ణారావు, ఆరెంపుల కొరవి, భూక్య భాగ్య, కాంగ్రెస్ నాయకులు రమేష్ పాల్గొన్నారు.

## చిన్న అరుణాచలక్షేత్రంలో భద్రాద్రి దేవస్థాన ఈవో ప్రత్యేక పూజలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలం నర్సాపురం గ్రామంలో ఉన్న ద్వాదశ జ్యోతిర్లింగ చిన్న అరుణాచల క్షేత్రాన్ని భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఈవో రమాదేవి మంగళవారం సందర్శించి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన వ్యవస్థాపకుడు శివనాగస్వామి, ఈవో రమాదేవిని మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా స్వామి వారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఆలయ జ్ఞాపికను శివనాగస్వామి ఆమెకు అందజేశారు.



# జల్సా దొంగల పట్టివేత

## రెండు ఆటోలు, రెండుద్విచక్రవాహనాలు సీజ్



*జనగామ, మార్చి19 ప్రభాతవార్త :*

జల్సాలకు అలవాటుపడి సంపాదించే డబ్బు చాలకపోవడంతో దొంగతనాలకు పాల్పడుతున్న వాహన దొంగల ముఠాను జనగామ పోలీసులు చేధించినట్లు డీసీపీ పి.సీతారాం తెలిపారు. మంగళవారం జనగామ పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వాహనాల దొంగల ముఠా వివరాలను డీసీపీ సీతారాం తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన సయ్యద్ ఇమ్రాన్, ఫిరోజా అలీకాన్, మహమ్మద్ అజారుద్దీన్, మహ్మద్ బాబర్ నలుగురు స్నేహితులు హైదరాబాద్‌లో ఆటోలు నడుపుతూ జీవనం సాగిస్తూ ఉండేవారు. వీరికి గంజాయి, మద్యం, స్మోకింగ్ చేస్తూ ఉండే అలవాట్లకోసం డబ్బు చాలకపోవడంతో దొంగతనాలు చేయాలని నిర్ణయించుకుని పలుచోట్ల దొంగతనాలకు పాల్పడి జైలుకు వెళ్లివచ్చారు. అయినప్పటికీ వారి బుద్ధి మారకపోనూ గత మూడురోజుల క్రితం వీరు జనగామకు బస్సులో వచ్చి జనగామలోని బస్టాండ్ పక్క గల్లిలో నడుచుకుంటూ వెళ్లుతుండగా అర్థరాత్రి సమయంలో ఒక ఇంటిముందు బజాజ్ ఆటో పార్కు చేసి ఉండగా ఆ ఆటోను దొంగతనం చేసి జనగామ మండలం పెంబర్తి జంక్షన్ వద్ద దాచిపెట్టి హైదరాబాద్‌కు బస్సు ఎక్కి వెళ్లారు. మరుసటి రోజు నలుగురు బస్సులో పెంబర్తిలో దిగి నడుచుకుంటు వెల్లుతుండగా ఒక ఇంటిముందు మరో ఆటోను పార్కుచేసి ఉండగా దానిని సైతం దొంగతనం చేసి ఓ డాబా వద్ద నిర్మాణ ప్రాంతంలో దాచిపెట్టి బస్సులో హైదరాబాద్‌కు తిరిగి వెళ్లారు. ఈమేరకు పోలీసులు వాహనాలు తనిఖీ నిర్వహిస్తుండగా ఈ నలుగురు వ్యక్తులు మంగళవారం సాయంత్రం ద్విచక్ర వాహనాలపై జనగామకు వస్తు పెంబర్తి వద్ద పోలీసులను చూసి పారిపోతుండగా పోలీసులు వారిని పట్టుకుని విచారణ చేపట్టగా ఈ విషయాలు వెలుగులోకి వచ్చాయని డీసీపీ తెలిపారు. ఈవిషయంపై జనగామ పోలీస్‌స్టేషన్‌లో కేసులు నమోదు కాగా పూరినతస్థాయిలో విచారణ చేపట్టి దాచిపెట్టిన ఆటోలతోపాటు దొంగతనానికి పాల్పడిన ద్విచక్రవాహనాలను సీజ్ చేసి నిందితులను జనగామ కోర్టులో ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. ఈ కేసును చేధించిన జనగామ పోలీసులను అభినందించారు. సమావేశంలో ఏసీపీ దామోదర్‌రెడ్డి, సీఐ రఘుపతిరెడ్డి, ఎస్ఐ భరత్‌తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## పురుగుల మందు తాగి యువకుడు మృతి.

*టేకుమట్ల, మార్చి. 19, ప్రభాతవార్త*

టేకుమట్ల మండలంలోని ఏంపేడు గ్రామానికి చెందిన. అడ్డూరి కార్తీక్ (23) కడుపునొప్పి భరించలేక పురుగుల మందు తాగి మృతి చెందినట్లు స్థానిక ఎస్సై ప్రసాద్ తెలిపారు. వివరాల్లోకి వెళితే తండ్రి సారయ్య, స్థానిక ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం, కార్తీక్‌కు గత కొంత కాలం నుండి కడుపు నొప్పితో, అస్తమంతో బాధపడుతుండేవారు ఈ నెల 12వ తారీఖున కడుపునొప్పి, అస్తమా ఎక్కువ కావడంతో నొప్పి భరించలేక మధ్యాహ్నం ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందు తాగారు. వైద్యం కోసం జమ్మికుంట ప్రైవేటు హాస్పుటల్‌కు వెళ్లగా మెరుగైన వైద్యం చికిత్స కొరకు హనుమకొండ ప్రైవేటు హాస్పిటల్లో చేర్పించగా చికిత్స పొందుతూ ఈ రోజు ఉదయం సుమారు 3 గంటలకు మరణించినట్లు వారు తెలిపారు. తండ్రి అడ్డూరి సారయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుచున్నట్లు ఎస్సై తెలిపారు.

# రెండు బైకులు ఢీకొని పలువురికి తీవ్రగాయాలు

*చిల్పూర్, మార్చి19 ప్రభాతవార్త :*

రెండు బైకులు ఢీకొన్న ప్రమాదంలో పలువురికి తీవ్ర గాయాలు అయిన సంఘటన చిల్పూర్ మండలంలో నెలకొంది. సంఘటనకు సంబంధించి ఎస్ఐ ముత్యం రాజేందర్ తెలిపిన వివరాల ప్రకారం... చిల్పూర్ మండల రహదారిలో రెండు బైక్‌లు ఢీకొనగా ఓర్సు సాంబరాజు (35), చిల్పూర్ గుట్ట బొమ్మశెట్టి ఎల్లయ్య(50) తీవ్రంగా గాయపడ్డారు. ఓర్సు సాంబరాజు చిన్నపెండ్యాల వైపు నుంచి చిల్పూర్ వస్తుండగా వాచ్చతండా దగ్గర ఎదురుగా వస్తున్న బైక్ ఢీకొంది. ఈసంఘటనలో ఓర్సు సాంబరాజు, ఆయన భార్య సరస్వతిలకు గాయాలు అయ్యాయి. ఎదురుగా వచ్చినటువంటి బైక్ చిల్పూర్ వైపు నుంచి రాజవరం వైపు వస్తున్న దొమ్మిశెట్టి బైక్‌ను ఢీకొనగా ఎల్లయ్యకు తీవ్రగాయాలైనట్లు తెలిపారు. గాయలైన వారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# వీధి కుక్కల సర్వవిహారం బాలునికి తీవ్ర గాయాలు

*వలిగొండ ప్రభాతవార్త:*



వీధి కుక్కల దాడిలో బాలునికి తీవ్ర గాయాలై చికిత్స పొందుతున్న సంఘటన మంగగళవారం ప ట ణంలోని మల్లెపల్లి గ్రామంలో చో టుచేసుకుంది. పూర్తి వివరాలు వలిగొండ పట్టణంలో పాటు పరిసర ప్రాంత వీధుల్లో వీధి కుక్కలు ఎక్కువగా గుంపులు గుంపులుగా సంచరిస్తూ చిన్నపిల్లలపై, కోళ్లు, గొర్రెలు, మేకలపై దాడులు చ ేస్తున్నాయి. మల్లెపల్లిలో మల్గ మల్లికార్జున్ సాయంత్రం ఇంటి ముందు ఆడు కుంటుండగా ఒక్కసారిగా వీధి కుక్కలు అతనిపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. బాలుని స్థానిక ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. స్థానిక అధికారులు జిల్లా స్థాయి ఉన్నతాధికారులు చొరవ తీసుకొని వీధి కుక్కల బారి నుండి ప్రజలను, మూగజీవాలను కాపాడాలని కోరుచున్నారు.

# శ్రీ రామకృష్ణ సాయి మందిరం బృందం భజనతో ముగిసిన ఉత్సవాలు

## తిరుమల స్వామివారిని దర్శించుకున్న అనుభూతిని కలిగిందన్న భక్తజనం

*రాజాపేట ప్రభాతవార్త:*





రాజాపేట మండలం రేణిగుంట గ్రామ రెవెన్యూ పరిధిలో ఆలయ ట్రస్ట్ సభ్యులు ఆధ్వర్యంలో ఆరు రోజులుగా కొనసాగిన సంకల్ప సిద్ధి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ, శ్రీ స్వామివారి విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు ఆరు రోజులపాటు అత్యంత, భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించగా సోమవారం రాత్రి రాజాపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరం భజన బృందంచే నిర్వహించిన భజనతో ముగిసాయి. ఈనెల 12వ తేదీ నుండి 18వ తేదీ వరకు కార్యక్రమాలు జరగగా వేలాదిమంది భక్తులు వివిధ ప్రాంతాల నుండి హాజరయ్యారు. చివరి రోజు శ్రీ స్వామివారి కళ్యాణోత్సవంలో 81 జంటలు పాల్గొన్నారు. ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య, మాజీ ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, ఇతర ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం ప్రధాన అర్చక స్వాములు వేణుగోపాల దీక్షలు, చెన్నైకి చెందిన డాక్టర్ ఎం.ముత్తు బట్టర్, తిరుపతి ప్రఖ్యాత ఆగమశాస్త్ర విశ్లేషకులు శ్రీనివాస దీక్షితులు, చిన్న తాతపూడి వాస్తవ్యులు బిక్కవోలు కేశవాచార్యులు, గౌతమ్ కృష్ణ, ఆలయ మార్గదర్శకులు, సిద్ధిపేట బ్రహ్మభట్ల శ్రీనాధ శర్మ సిద్ధాంతిల పర్యవేక్షణలు, వేదమంత్రోచ్చారణల మధ్య ఈ విశేష తంతులు కొనసాగాయి. ఈ సందర్భంగా వివిధ జిల్లాలోని వేలాది మంది భక్తజనులు శ్రీ స్వామివారి నామస్మరణతో జయ జయ ద్వారాలు చేయగా మహోత్సవ కార్యక్రమాలు శాస్త్రోక్తంగా, సాంప్రదాయ బద్ధంగా, అత్యంత భక్తిశ్రద్ధలతో శోభయమానంగా జరిగాయి. రేణిగుంట రాజాపేట గ్రామాలకు అనుసంధానంగా ఆధ్యాత్మిక కేంద్రంగా కొలువై ఉండడం పట్ల ఉత్సవాల ముగింపు సందర్భంగా ప్రముఖ వ్యాపారవేత్త, వితరణ శీలు మార్త జగదీశ్వర్ గుప్తా, ప్రత్యేక భక్తి గీతాన్ని రచించి, స్వరపరచి పాడి వినిపించగా భక్తజనులు చప్పట్లతో అభినందనలు తెలిపారు. ఆలయ ట్రస్ట్ సభ్యులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. ఉత్సవాల ముగింపు రోజు సోమవారం అర్ధరాత్రి వరకు రాజాపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరం భక్తజనులు శ్రీ స్వామివారిని దర్శించుకుని ఆలయ ముఖమండపంలో భజన కీర్తనలు ఆలపించారు. ఆలయ ట్రస్ట్ సభ్యులు కృతజ్ఞతలు చెప్పారు. ఆలయ ట్రసన్ట సభ్యులు కూర కళ్యాణి బద్రీనాథ్, కుంభాల శోభారాణి ఎల్లారెడ్డి, సూది రెడ్డి, కళావతి నాగిరెడ్డి, గొట్టం మంజుల రాఘవేంద్ర, సమ్మెట వెంకట రాజేశ్వరి, శ్రీనివాసరావు, ఇతర భక్తులు పాల్గొన్నారు. విజయవంతం చేసి పాల్గొన్న భక్తజనులందరికీ కృతజ్ఞతలు చెప్పారు.

# రేణిగుంటలో పోషణ పక్వాడ కార్యక్రమం

*రాజాపేట ప్రభాతవార్త:*



పోషణ్ పక్వాడలో భాగంగా మంగళవారం రాజాపేట మండలంలోని రేణిగుంట గ్రామంలో అంగన్వాడీ కేంద్రం-2లో ఐసిడిఎస్ సూపర్వైర్ రమణ అధ్యక్షతన తల్లుల సమావేశం జరిగింది. వారికి పోషకాహారం, చిరుధాన్యాల డిస్ప్లే ద్వారా వారికి న్యూట్రిషన్‌పై అవగాహన కల్పించారు. పంచాయతీ సెక్రెటరీ బిర్రు పవన్ ఐసిడిఎస్ సేవలను ప్రతి ఒక్క లబ్ధిదారులు వినియోగించుకోవాలని ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకుని రావాలని, ప్రతి ఒక్కరూ పూర్తి ఆరోగ్యంగా ఉంటేనే గ్రామం కూడా అభివృద్ధి పథంలో ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు దేవిక, జ్యోతి, ఆశా కార్యకర్తలు కరుణ, విజయ, తల్లులు బొద్దుల మౌనిక, కిశోర బాలికలు పాల్గొన్నారు. అనంతరం ఎంపీటీసీ, పంచాయతీ సెక్రెటరీ, సూపర్వైజర్ రమణ తల్లులకు పిల్లలకు వండిన భోజనాన్ని పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు.

# మేళ్లచెరువులో పోలీస్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ కవాతు

*మేళ్లచెరువు మార్చి 19 ప్రభాతవార్త*

పార్లమెంట్ ఎన్నికల కోడ్ మొదలైన సందర్భంగా మండలకేంద్రమైన మేళ్లచెరువులో మంగళవారం పోలీస్ సిఐఎస్ఎఫ్ బలగాలతో గ్రామ పురవీధుల్లో ఫ్లాగ్ మార్ చ్కవాతు నిర్వహించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా శాంతిభద్రతలను కాపాడేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐ రజితారెడి ్డ, ఎస్ఐ పరమేష్‌తో పాటు పెద్దసంఖ్యలో పోలీస్‌లు పాల్గొన్నారు.



# బీజేపీ మాజీ అధ్యక్షుడు బాల్‌రెడ్డికి మాతృ వియోగం

*రాజాపేట ప్రభాతవార్త:*

రాజాపేట మండల బీజేపీ మాజీ అధ్యక్షులు కాయితి బాల్ రెడ్డికి మాతృ వియోగం చెందగా మంగళవారం ఆయన స్వగ్రామమైన జాల గ్రామంలో పరామర్శించి అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, రాష్ట్ర కారవ్యర్గ సభ్యులు పడాల శ్రీనివాస్, వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి నుఅధ్యక్షుసర్పంచ్ పాల్గొన్నారు.

# బ్రిలియంట్ లో దుమ్మురేపిన చిన్నారులు

**ఘనంగా 13వ వార్షికోత్సవ వేడుకలు**
**హాజరైన ఎంపీపి, ప్రజా ప్రతినిధులు తల్లితండ్రులు**



మల్హార్‌రావు, మార్చి 19, (ప్రభాతవార్త

మండలంలోని పెద్ద తుండ్ల గ్రామ పంచాయితీ పరిధిలో గల బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్లో 13వ వార్షిక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఘనంగా సంబరాలను నిర్వహించారు. వేడుకలకు మండల ఎంపీపి చింతపల్లి మలహలరావు మరియు ప్రజా ప్రతినిధులు తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రతినిధులను, ప్రముఖులను పాఠశాల కరస్పాండెంట్ వాలా శశిధర్ రావు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపి మలహలరావు మాట్లాడుతూ మారుమూల గ్రామమైన పెద్దతుండ్ల గ్రామంలో 13 సంవత్సరాల క్రితం పాఠశాల స్థాపించి పేదలకు మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించిన శశిధర్ రావుకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన ఆకర్షణగా వివిధ తరగతుల విద్యార్థులు చేసిన డ్యాన్స్ కార్యక్రమాలు తల్లిదండ్రులను గ్రామస్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. తమ పిల్లలు వేదికపై డ్యాన్స్ చేస్తుంటే తల్లిదండ్రులు ఆనందోత్సాహలతో మురిసిపోయారు. మంగళవారం అర్ధరాత్రి వరకు సాగిన వార్షికోత్సవ వేడుకలు కార్యక్రమానికి ఎంతో ప్రాధాన్యత తెచ్చాయి. పాఠశాల కరస్పాండెంట్ వాలా శశిధర్ రావు మాట్లాడుతూ 13 సంవత్సరాలుగా తమను తమ పాఠశాలను ఆదరించి, అండదండలు అందించిన తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు, ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి గొనె శ్రీనివాసరావు, పెద్ద తుండ్ల గ్రామ మాజీ వార్డు సభ్యులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జక్కుల వెంకటస్వామి, బండ విష్ణువర్ధన్ రెడ్డి మరియు మండలంలోని వివిధ ప్రైవేటు పాఠశాలల యజమానులు, పూర్వ విద్యార్థుల తల్లిదండ్రులు విజయవంతం చేశారు.




## బార్డర్ చెక్‌పోస్ట్ వద్ద ముమ్మర వాహన తనిఖీలు


కాళేశ్వరం, మార్చి 19, ప్రభాతవార్త



మహాదేవపూర్ మండలం కాళేశ్వరం అంతర్ రాష్ట్ర బార్డర్ చెక్‌పోస్ట్ వద్ద ఎస్సై భవాని సేన్ ఆధ్వర్యంలో ముమ్మర వాహన తనిఖీలు చేపట్టారు. రెండు రోజుల క్రితం మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్ నేపథ్యంలోబార్డర్ చెక్ పోస్ట్ వద్ద రెండు రాష్ట్రాల నుండి వచ్చి పోయే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టి సరియైన పత్రాలు లేని వాహనాలకు జరిమాన విధించారు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అనుమానితులని విచారించి వదిలేశారు. ఈ కార్యక్రమంలో సివిల్, సి ఆర్ పి ఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.

# ఆలయానికి భద్రత కరువు

**-దేవాలయ భద్రతకై ఏర్పర్చిన సీసీకెమెరా కట్‌చేయడం వెనుక ఆంతర్యం ఏంటి.?**
**-సీసీ కెమెరా వైర్లను కట్‌చేయించిన ఆలయ ఈవో**
**- కావాలని చేశారా? ఎవరైనా తొలగించమంటే తొలగించారా.?**




వరంగల్ కలెక్టరేట్, మార్చి 19 (ప్రభాతవార్త :

నగరంలోని శ్రీ భోగేశ్వర స్వామి దేవాలయానికి భద్రత కరువైపోయింది. దొంగల దోపిడీల భారీనుంచి కాపాడుకోవడం కోసం భద్రతకై సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుంటారు. ఒక సీసీ కెమెరా వంద కన్నులతో సమానం అంటారు. దేవాలయానికి ఏర్పర్చిన దేవాలయానికి రక్షణగా పెట్టిన సీసీకెమెరాల వైర్లను దేవాలయానికి సంబంధించిన అధికారులు తొలగించడంపై ఆంతర్యం ఏమిటీ..? ఎందుకు ఆలయ ఈవో అలా చేశారు. తన అక్రమాలు బయటపడు తాయని లేక అడ్డు ఉన్నాయని ఇలా కట్ చేయ దానికి కారణాలేంటి..? ఈసీసీ కెమెరా వైర్లు కట్‌చేసిన ఘటన వరంగల్ మట్టెవాడలోని శ్రీ భోగేశ్వరస్వామి దేవాలయం వద్ద చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తితే దేవాలయానికి పక్కనే ఉన్న స్థానికుడు ప్రవీణ్‌సింగ్ అను వ్యక్తి తన గృహ భద్రతకై సీసీకెమెరాలు ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఆ సీసీ కెమెరా ఏర్పాటు ప్రక్రియలో భాగంగా దేవాలయానికి ఎలాంటి భద్రత లేదని గమనించి తాను ఏర్పాటు చేసిన సీసీకెమెరాలలో ఒకటి దేవాలయానికి భద్రతగా ఏర్పరిచాడు. ఈ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి దాదాపు నాలుగుసంవత్సరాలు కావస్తున్నా ఎలాంటి ఘటనలు జరగకుండా కాపాడుతూ వచ్చాయి. అనుకోకుండా సీసీకెమెరాలు పనిచేయకపోవడంతో ప్రవీణ్‌సింగ్ కెమెరాలను పరిశీలించగా కెమెరాకు వెళ్లే విద్యుత్ వైరు కట్ కావడంతో సీసీకెమెరా పనిచేయకపోవడం విద్ధూరంగా మారింది. ఇదేమిటని ఆలయ సిబ్బంది అందులో ఉన్న పూజారిని ప్రశ్నించగా మాకేం తెలియదని, మా అబ్బాయి అధికారులు ఆలయ ఈవో కట్ చేయించారని సమాధానం ఇచ్చారు. ఈసందర్భంగా ప్రవీణ్ సింగ్ విలేకరులతో మాట్లాడుతూ వరంగల్ మట్టెవాడలోని శ్రీ భోగేశ్వరస్వామి దేవాలయంలో గత నాలుగేళ్లుగా స్థానికంగా ఉన్నటువంటి ప్రవీణ్‌సింగ్ అనే అతను తన నివాసానికి ఏర్పాటు చేసుకున్న సీసీ కెమెరాలను దేవాలయానికి కూడా రక్షణ కావాలని దేవాలయ అధికారులతో చర్చించి దేవాలయం ఎదురుగా సీసీకెమెరా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గతంలో దేవాలయానికి కనీసం తలుపులు కూడా సరిగా లేవని, తన గృహానికి భద్రత ఏర్పాటు చేసుకున్న క్రమంలో ఆలయానికి కూడా భక్తితో తన వంతుగా ఆదేశక్రమంలో సీసీకెమెరా ఏర్పాటు చేశానని తెలిపారు. ఇన్ని సంవత్సరాలు ఎలాంటి అడ్డంకులు చెప్పలేదని, ఆలయానికి మంచి పని చేశావని అభినందించారన్నారు. కానీ దేవాలయానికి సంబంధించి అధికారులు సోమవారం సాయంత్రం సీసీకెమెరాల వైర్లను కత్తిరించి వేశారు. ఎందుకు కత్తిరించాల్సి వచ్చిందన్నారు. వారు అక్రమంగా సంపాదించుకుంటున్నారని నేనేమైనా వారిపై అధికారులకు చెప్పానా అని ప్రశ్నించారు. సీసీకెమెరాలు ఒకదానిని దేవాలయంవైపు తిప్పడం జరిగిందని దానికి సంబంధించిన విద్యుత్‌ను దేవాలయం నుంచి వాడుకోవడం జరిగిందని కానీ ఇప్పుడు ఎవరికి చెప్పకుండా కొంతమంది సీసీకెమెరాలు తొలగించాలని చెప్పడంతో దేవాలయ శాఖ వారు సీసీకెమెరా వైర్లను కత్తిరించడంపై ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. నాకు తెలిపితే నేనే తీసేసుకుంటా కదా అన్నారు. అసలు ఎందుకు తొలగించాల్సి వచ్చిందని, ఎవరు అభ్యంతరం తెలిపారని ఆయన అధికారులను విలేకరుల ఎదుట ప్రశ్నించారు.



**-ఆలయానికి ఎలాంటి భద్రత లేకపోవడంతో భద్రత కల్పించాడు..: (ఆలయ పూజారి)**

గతంలో ఈ ఆలయానికి ఎలాంటి రక్షణ లేని సమయంలో ఆ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది. దానికి తలుపులు కూడా సరిగా ఉండే పరిస్థితి లేదు. ఆసమయంలో ఏర్పాటు చేశారు. సీసీకెమెరాల ద్వారా మాకు ఎంతో మేలుజరిగింది. కానీ ఇప్పుడు ఎందుకు తొలగించాల్సి వచ్చిందో అర్థం కావడం లేదు.

**- ఆలయ ఈవో తొలగించాలని ఆదేశించగా తొలగించాం..:**

మాపై అధికారులు ఈవో వచ్చి తొలగించాలని చెప్పగా తొలగించడం జరిగిందని ఆయన తెలిపారు. ఏదేమైనప్పటికీ రక్షణగాఉన్న టువంటి దేవాలయానికి చుట్టుపక్కల ఉన్నవారు తొలగించాలని చెప్పడంతో పలు అనుమానాలకు తావిస్తోందని అన్నారు.

## ఎన్నికల ప్రశాంతత కోసం సహకరించాలి

**-చిట్యాల సిఐ మల్లేష్ యాదవ్**

చిట్యాల, మార్చి 19, ప్రభాతవార్త



రానున్న పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు సహకరించాలని సీఐ మల్లేష్ యాదవ్ కోరారు. చిట్యాల సర్కిల్ పరిధిలోని చిట్యాల, మొగుల్లపల్లి, టేకుమట్ల మండలాల లోని రౌడీ షీటర్లకు ఎన్నికలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ గతంలో తెలిసి తెలియక తప్పులు చేసి ఉండవచ్చుని, వాటిని సరిదిద్దుకోవాలని సూచించారు. ప్రస్తుతం గ్రామాలలో ప్రశాంత వాతావరణం నెలకొని ఉందని చెప్పారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పోలీసులకు సహకరించాలని కోరారు. ఎన్నికల నిర్వహణకు ఆటంకాలు కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సదస్సులో చిట్యల, మొగుళ్లపల్లి, టేకుమట్ల ఎస్సైలు షాఖాన్, అశోక్ ప్రసాద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో టెన్త్ విద్యార్థికి తీవ్ర గాయాలు

కాటారం, మార్చి 19, ప్రభాతవార్త



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం లో ఈ రోజు ఉదయం విషాద ఘటన చోటు చేసుకుంది. కొత్తపల్లి గ్రామానికు చెందిన తోటపల్లి అక్షయ టెన్త్ పరీక్షలు రాసేందుకు పరీక్షా కేంద్రం కాటారంలోని ఉన్నత పాఠశాలకు వెళ్తోంది. తోటపల్లి అక్షయ సోదరులు రాజేశ్, తరుణ్‌తో కలిసి మోటార్ సైకిల్ మీద ముగ్గురు పరీక్షా కేంద్రంనకు వెళ్తుండగా 353 సి జాతీయ రహదారిపై బయ్యారం ఎక్స్‌రోడ్ వద్ద అదుపుతప్పి కల్వర్టు ను మోటార్ సైకిల్ ఢీకిన్నది. ఈ ఘటనలో పదో తరగతి పరీక్ష రాయడానికి వెళ్తున్న విద్యార్థిని తోటపల్లి అక్షయ కు తీవ్ర గాయాలయ్యాయి. కోమాలోకి వెళ్లినట్లు సమాచారం. చికిత్స కోసం భూపాలపల్లి లో వంద పడకల ఆసుపత్రికి తరలించారు.బైకు నడుపుతున్న రాజేశ్ కు స్వల్ప గాయాలయ్యాయి. గాయపడిన అక్షయ ఆరోగ్య పరిస్థితి ఆందోలనకరంగా ఉన్నట్లు తెలిసింది.

# ఎమ్మెల్యే నాయిని ఆధ్వర్యంలో వంద మంది కాంగ్రెస్‌లో చేరిక

ప్రభాతవార్త-బాలసముద్రం/సుబేదారి:

వరంగల్ పశ్చిమ నియోకవర్గం పలు డివిజన్ల నుండి సుమారు 100 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు తాళ్లపల్లి రవీందర్(జేకే) ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు మంగళవారం రోజున విశాల్ భవన్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేయకపోవడంతో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి మొన్నటి ఎన్నికల వరకు ప్రజలను మోసపూరిత మాటలతో మభ్యపెడుతూ కాలం వెల్లదీశారని అన్నారు.



పార్టీలో చేరిన కార్యకర్తలందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామి ఇచ్చారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ నాయకులు ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే ప్రజాపాలన సాధ్యమని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో బిఆర్ఎస్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి వేలుపుల జాన్‌వెస్లీ, తాళ్లపల్లి చిన్న, గిరబోయిన శ్యామ్, పులిశేరు అరుణ్‌కుమార్, పసునూరి మనోహర్, మంద సారయ్య, చింతల బిక్షపతి, అబ్రహం, చింతల మహేందర్, మహమ్మద్ ఇజాజ్, పి.నరేష్, పసునూరి మున్నా, అంబాల రాజు, పున్నం ప్రసన్న, ప్రశాంత్, జగదీశ్, అవినాష్, మహేందర్, కిరణ్, రాజమ్మ, మహేష్, సతీష్ తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు తాళ్లపల్లి సుధాకర్, నెక్కొండ కిషన్, తాళ్లపల్లి మేరి, అనుకోటి పున్నం తదితరులు పాల్గొన్నారు.

## అధికారం అని అహంకారం వద్దు

**-భూ కబ్జాదారులని నిందిస్తే ఖబర్దార్**

**-కేసులు పెట్టే సంస్కృతి ఎప్పుడూ లేదు: జెడ్పిటిసి వంగ రవి**

భీమదేవరపల్లి ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని అహంకారం చూపించడం సరికాదు అని జెడ్పిటిసి వంగ రవి ధ్వజమెత్తారు. మంగళవారం బీఆర్ఎస్ కార్యకర్తలు, ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. నియోజకవర్గం అభివృద్ధి పార్టీలకతీతంగా కృషి చేద్దామని హామీ ఇచ్చి అనుచరులతో బీఆర్ఎస్ నాయకులపై కేసు పెట్టడం అమానుషం అన్నారు. రాజకీయం ఎలక్షన్‌ల వరకే మాత్రమే పార్టీలకతీతంగా అభివృద్ధి దృష్టి పెట్టాలని మంత్రి మాట తప్పడం సరికాదు అన్నారు. గత నియోజకవర్గ ఎమ్మెల్యేలు ఇతర పార్టీ నాయకులను వేరుగా చూడలేదని, సమన్వయంతో అన్ని పార్టీ నాయకులు ఈ మండలంలో ఉన్నారని, వ్యక్తిగత సమస్యలను పార్టీ నాయకులపై దౌర్జన్య కేసులు పెట్టే సంస్కృతి ఇక్కడ ఏనాడు లేదని మండిపడ్డారు. గత రెండు రోజుల కింద దార్నా శ్రీనివాస్, కస్తూరి లక్ష్మి మధ్య జరిగిన భూ వివాద సమస్యపై సర్వే చేసుకుని హద్దులు పెట్టుకోవాలని అధికారులు సూచించిన దౌర్జన్యంగా కొందరు కాంగ్రెస్ నాయకులు అండగా ఉండి గోడ కట్టం పార్టీల మధ్య వివాదాలకు తెరలేపుతుందని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు భూకబ్జాదారులని నిరూపిస్తే దేనికైనా సిద్ధం ఖబర్ధార్ అని అగ్రహించారు. అధికార బలంతో దౌర్జన్య కేసులు బనాయించడం పునరావృతం కావద్దని అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సంఘ సంపత్ జిల్లా ఎంపిటీసీల ఫోరం అధ్యక్షులు మండల సురేందర్, మాజీ ఉపసర్పంచ్ రజనాచారి, గుడి కందుల రాజు, గుడి కందుల పూర్ణచందర్, ఏదిలాపురం సంపత్, వేల్పు సుధాకర్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి సురేఖను కలిసిన జంగా రాఘవరెడ్డి

*వరంగల్ కలెక్టరేట్, మార్చి 19 ప్రభాతవార్త :*

తెలంగాణ స్టేట్ కో ఆపరేటీవ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్‌గా నియమితులైన సందర్భంగా జంగా రాఘవరెడ్డి మంగళవారం హైదరాబాద్‌లోని అటవీ, పర్యావరణ, దేవాదాయ, ధర్మాదాయ శాఖమంత్రి కొండా సురేఖను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈసందర్భంగా మంత్రి కొండాసురేఖ జంగా రాఘవరెడ్డిని అభినందించారు.



## దివ్యాంగులు ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలి

**-బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాఖడే**

*వరంగల్ కార్పోరేషన్, మార్చి 19 ప్రభాతవార్త :*




దివ్యాంగులు ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలని జీడబ్ల్యుఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాఖడే అన్నారు. సాధారణ లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో స్వీప్-2024 కార్యక్రమంలో భాగంగా మంగళవారం వరంగల్ జిల్లా పరిధి ఐఎంఎ హాల్‌లో దివ్యాంగులు, సీనియర్ సిటిజన్‌లకు ఓటుహక్కు వినియోగంపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి కమిషనర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఓటువేయడానికి దివ్యాంగుల సౌకర్యార్థం ర్యాంప్‌ల ఏర్పాటు ప్రనత్యేక క్యూలైన్లు తదితర ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, వరంగల్ తూర్పు నియోజకవర్గంలో సుమారు 12వేల మంది దివ్యాంగ ఓటర్లు ఉన్నారని, ఓటుహక్కు వినియోగించుకోవడాన్ని బాధ్యతగా భావించాలని, ఫాం-8 సమర్పణ ద్వారా పీడబ్ల్యుడీ మార్కింగ్ ఇవ్వాలని, దివ్యాంగులు 12(డి) సమర్పించి హోం ఓటింగ్ నమోదు చేయించుకోని ఇంటివద్ద నుంచే ఓటుహక్కు వినియోగించుకునే అవకాశం ఉంటుందని కమిషనర్ తెలిపారు. ఈసందర్భంగా దివ్యాంగ ఓటర్లచే ఓటర్ ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా స్వీప్ నోడల్ అధికారి భాగ్యలక్ష్మి, టీపీఆర్వో రాజేష్‌కుమార్, తహసీల్దార్ ఇక్బాల్, టీఎంసీ రమేష్, దివ్యాంగ నాయకులు బండి రాజేందర్, చక్రపాణి, వాణి, సీఓలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్‌కు శుభాకాంక్షలు

*వరంగల్ కలెక్టరేట్, మార్చి 19 ప్రభాతవార్త :*



హైదరాబాద్ గాంధీ భవన్‌లో తెలంగాణ రాష్ట్ర మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల సమాఖ్య చైర్మన్‌గా నియామకమైన మెట్టు సాయికుమార్ గంగపుత్రను తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి వరంగల్ గంగపునరత హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ టంగుటూరి రాజేష్‌ఖన్నా మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరీ అందించారు. ఈసందర్భంగా తెలంగాణ రాష్ట్ర మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల సమాఖ్య చైర్మన్‌గా నియామకమైన మెట్టు సాయికుమార్‌ను నియమించినందుకు రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డికి తెలంగాణ గంగపుత్ర సంఘం తరుపున ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ సాంప్రదాయ మత్సకారగంగపుత్రులకు మాత్రమే మత్స్యపారిశ్రామిక సహకార సంఘాలలో సభ్యత్వాలు కల్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వంనుంచి ప్రత్యేక ఉత్తర్వులు వచ్చేవిధంగా మెట్టుసాయికుమార్ కృషిచేస్తూ నిరుపేద గంగపుత్రుల అభ్యున్నతికి కృషిచేయాలని కోరారు.




## వాణి విద్యానికేతన్ పాఠశాల పర్మిషన్ రద్దు చేయాలి

ప్రభాతవార్త- బాలసముద్రం:



వాణివిద్యానికేతన్ పాఠశాల పర్మిషన్‌ను రద్దు చేయాలని ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో డీఈవో కార్యాలయంలో సూపరిడెంట్ చక్రవర్తికి మెమోరాండం అందించారు. ఈ సందర్భంగా ఏఐఎఫ్‌డిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి లాదల్లా శరత్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్, ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ మాట్లాడుతూ వరంగల్ జిల్లా కరీమాబాద్ ఎస్ఆర్ఆర్ తోట ప్రాంతంలోని వాణివిద్యానికేతన్‌లో నాలుగో తరగతిని చదువుతున్న కీర్తన అనే విద్యార్థిని చితకబాదిన సంఘటనపై విచారణ జరిపి విద్యార్థినికి న్యాయం చేయవలసిందిగా సంబంధిత జిల్లా విద్యాశాఖ అధికారులను కోరారు. అదేవిధంగా ప్రభుత్వం నిబంధనలు పాటించకుండా ఆటస్థలం ఫైర్ సేఫ్టీ క్వాలిపై టీచర్, ఒక బ్రాంచ్‌కే పర్మిషన్ ఉంటే మరొక బ్రాంచ్ పేరుతో అడ్మిషన్ చేసుకుంటూ విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక డబ్బులు వసూలు చేస్తున్న వాణి విద్యానికేతనం యాజమాన్యంపై చర్యలు తీసుకొని పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చుక్క ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ మండల నూతన కమిటీ ఎన్నిక

భీమదేవరపల్లి ప్రభాతవార్త:



భీమదేవరపల్లి మండల ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ ఆదేశాల మేరకు హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ మాట్ల వెంకటస్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన కమిటీ ఎన్నిక కార్యక్రమం ముఖ్యఅతిథిగా హనుమకొండ జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు గద్ద సుకుమార్ హాజరై నూతన కమిటీ ఏకగ్రీ ఎన్నికైన అనంతరం వారు మాట్లాడుతూ.. ఎమ్మార్పీఎస్ ఉద్యమ పోరాటాల ఫలితంగా వృద్ధులకు పెన్షన్ పెంపు ఆరోగ్యశ్రీ ఏర్పాటు మాదిగ ఉప కులాలకు 20వేల ఉద్యోగాలు నియామకం అంతేకాకుండా 30 సంవత్సరాల నుండి ఎస్సీ వర్గీకరణ పోరాట ఫలితమేనని అన్నారు. వర్గీకరణ పోరాటం బలోపేతం చేయడానికి నూతన కమిటీలను ఎన్నుకున్నామని భీమదేవరపల్లి మండల నూతన కమిటీలో అధ్యక్షులుగా నక్క సునీల్, ఉపాధ్యక్షులుగా కనకం రాజ్‌కుమార్, నాగిళ్ల శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా ఎర్రబెల్లి దిలీప్, అధికార ప్రతినిధిగా మిట్టపల్లి రమేష్, కార్యదర్శిగా గజ్జల అనిల్, కండే కిరణ్, ఎలకపల్లి సాంబరాజు తదితరులు ఎన్నికయ్యారు.

## మృతురాలికి ఎమ్మెల్యే పాయం ఘననివాళి

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*

బూర్గంపహాడ్ మండలం అంజనాపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తేజావత్ సూర్యం మృతిచెందడంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మంగళవారం పార్థివదేహన్ని సందర్శించి పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. కుటుంబసభ్యులను ఓదార్చారు. తన ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మొరంపల్లిబంజర మాజీ ఉపసర్పంచ్ కైపు లక్ష్మీనారాయణరెడ్డి, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# రజకుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కృషిచేయాలి

### 50 ఏళ్లు నిండిన రజకు లకు పెన్షన్ ఇవ్వాలి
### తెలంగాణలో రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి
### రజక ఫెడరేషన్ ఏర్పాటు చేసి 1000 కోట్లు ఇవ్వాలి
### ట్యాంకు బండ్ పై ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేయాలి
### రజక సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర వైస్ చైర్మన్‌గా సారంగపాణి



**ములుగు, మార్చి 19, ప్రభాతవార్త :**
హైదరాబాద్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ రజక సంఘాలు కలిసి ఒక సమితిగా ఏర్పడ్డాయి. ఈ మేరకు ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రానికి చెందిన వడ్డెపల్లి సారంగపాణిని తెలంగాణ రజక సంఘాల సమన్వయ సమితి రాష్ట్ర వైస్ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సారంగపాణి మాట్లాడుతూ రజక జాతి హక్కుల కోసం నిరంతరం పోరాడుతానని ఆయన తెలిపారు. రజక జాతి కొన్ని తరాల నుండి అణచివేతకు గురవుతుందని, హక్కులు సాధించే వరకు పోరాడాలని, అన్ని రజక సంఘాలు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. రజక సంఘాలు అన్ని కలిసి సమిష్టి కృషితో ఉద్యమిస్తే మనకు కావాల్సిన హక్కుల్ని మనం సాధించగలమని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం సంస్థలలో జీవో నెంబర్ 102 వెంటనే అమలు చేసి అట్టి నిధులను వెంటనే రజకులకు అమలు చేయాలని కోరారు. భారతదేశంలో 18 రాష్ట్రాలు మూడు కేంద్ర పాలిత ప్రాంతాలలో రజకులు ఎస్సీ జాబితాలో కొనసాగుతున్నారని, మన రాష్ట్రంలో కూడా రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. రజకుల సంక్షేమానికి రజక ఫెడరేషన్ ఏర్పాటు చేసి పాలకమండలి నియమించి 1000 కోట్ల రూపాయల నిధులు కేటాయించాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు వీరమాత చాకలి ఐలమ్మ విగ్రహాన్ని వెంటనే ట్యాంకు బండ్ పై ఏర్పాటు చేసి జయంతి, వర్ధంతి ఉత్సవాలను ప్రభుత్వం ఘనంగా జరుపాలని ఆయన తెలిపారు. అలాగే ఉప్పల్ భగాయత్ ప్రాంతంలో రజకుల ఆత్మగౌరవ భవనానికి మూడు ఎకరాల స్థలం కేటాయించి భవన నిర్మాణానికి రూ. 10 కోట్లు నిధులు కేటాయించాలని, ఇనాం భూములకు వెంటనే పట్టాలివ్వాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 50 సంవత్సరాలు నిండిన ప్రతి రజకుడికి పెన్షన్ సౌకర్యం కల్పించాలని రజక బంధు ప్రకటించాలని కోరారు. కాగా తన ఎన్నికకు సహకరించిన పెద్దలందరికీ సారంగపాణి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రజక సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర చైర్మన్ బస్వరాజు శంకర్, బిజెపి రజక సెల్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు, తెలంగాణ రజక సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ కొన్నె సంపత్, సమన్వయ కమిటీ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ బాలాపూర్ బాలరాజు, సమన్వయ కమిటి రాష్ట్ర యూత్ ప్రసిడెంట్ దుబ్బాక రమేష్, రజక సంఘాల సమన్వయ కమిటి చీఫ్ అడ్వయిజర్ కోట్ల శ్రీనివాస్, ఉద్యోగాల సంఘాల రాష్ట్ర అధ్యక్షులు జయరాం, రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి, సమన్వయ సమితి మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు, చిట్యాల ఐలమ్మ మునిమనవరాలు శ్వేత సంపత్, చిట్యాల ఐలమ్మ మనుమడు రామచంద్రు, మురళి, కుమార స్వామి, కోడూరు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత గాలికుంటూ టీకాలు సద్వినియోగం చేసుకోవాలి

### నర్సాపూర్ వెటర్నరీ డా. సుధారాణి
### నర్సాపూర్ పీఏసీఎస్ చైర్మన్ మాడ్గుల రమేష్

ములుగు, మార్చి 19, ప్రభాతవార్త : ఉచిత గాలికుంటూ టీకాలను సద్వినియోగం చేసుకోవాలని నర్సాపూర్ వెటర్నరీ డా. సుధారాణి, డిసిసిబి డైరెక్టరు, పీఏసీఎస్ చైర్మన్ మాడ్గుల రమేష్ అన్నారు. మండలంలోని పాపయ్యపల్లె గ్రామంలో పశువులకు ఉచిత గాలికుంటూ టీకాలు డా. సుధారాణి, పీఏసీఎస్ చైర్మన్ మాడ్గుల రమేష్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం వెటర్నరీ డా. సుధారాణి పశువులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగగా వారు మాట్లాడుతూ ఉచితంగా గాలికుంటూ టీకాలను రైతులు వినియోగించుకోవాలని కోరారు. పాపయ్యపల్లె గ్రామంలో సుమారు 50 ఎద్దులకు, ఆవులకు, మేకలకు, బర్రెలకు టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రాములు గోపాలమిత్ర శ్రీనివాస్, రైతులు గాజుల శ్రీను, మల్యాల కొమురయ్య, మాడుగుల భాస్కర్, సాంబయ్య, మైస నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



## బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన్ బండపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి

### ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు



**చందుర్తి, ప్రభాతవార్త.**
చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో ఈ నెల 20వ తేదీ నుంచి 25వ తేదీ వరకు ఆరు రోజుల పాటు జరిగే వార్షిక బ్రహ్మోత్సవాలకు స్వామివారు ముస్తాబయ్యారు. ప్రతి సంవత్సరం ఆలయంలో స్వామివారికి వార్షిక బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ నెల 20వ తేదీన సాయంత్రం బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభం కానున్నాయి. 20న సాయంత్రం 6గంటల నుంచి 8గంటల వరకు అధ్యయన ఉత్సవం, తళ్లక్కం, చందన గోష్టి, తీర్థ ప్రసాద వితరణ, 21న స్వామివారి ఆరాధన, సేవా కాలం, అధ్యయన ఉత్సవం, తీర్థ ప్రసాద వితరణ, సాయంత్రం నమ్మాళ్వార్ల పరమపదోత్సవం, అధ్యయన ఉత్సవ సమాప్తి, తీర్థ ప్రసాద వితరణ, 22న ఉదయం స్వామివారి ఆరాధన సేవా కాలం, విశ్వక్సేనారాధన, వాసుదేవ పుణ్యాహావచనం, ఆలయ ప్రోక్షణ, మృత్సంగ్రహణము, అంకురారోపణము, గరుడ ధ్వజారోహణము, యాగ శాల ప్రవేశము, చతుస్థానార్చన, అగ్నిప్రతిష్ట పూర్ణాహుతి, సాయంత్రం సకల దేవతాహావనము, భేరీతాడనము, చతుస్థానార్చన, హవనము, 23న ఉదయం స్వామి వారి ఆరాధన సేవా కాలం, శ్రీ వారి కల్యాణ మహోత్సవం, సాయంత్రం విష్ణు సహస్రనామ పారాయణం, చతుస్థానార్చన హోమం, తీర్థ ప్రసాద వితరణ, 24న సుప్రభాత సేవ, ఆరాధన, తీర్థ ప్రసాద గోష్టి, సుదర్శన నారసింహ హనవము, పూర్ణాహుతి, సాయంత్రం వసంతోత్సవం, చతుస్థానార్చాన హోమం, 25న సుప్రభాత సేవ ఆరాధన, చతుస్థానార్చన, రథ హోమం, రథ బలిహరణ, రథోత్సవం, చక్రస్నానము, ద్వాదశరోధన, సప్తారోహణము, డోలోత్సవం, పుష్పయాగము, మహపూర్ణాహుతి, సకల దేవత ఉత్వాసన శిఖర దర్శనం, సాయంత్రం గ్రామ బలి నిర్వహించడం జరుగుతుందని ఆలయ ప్రధాన అర్చకులు కొదమగుళ్ల శ్రీకాంతాచార్యులు తెలిపారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ గడ్డం లక్ష్మారెడ్డి తెలిపారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఆలయాన్ని విద్యుత్ దీపాలు, రంగులతో ముస్తాబు చేశారు. బ్రహ్మోత్సవాల కార్యక్రమాలకు పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చి స్వామివారి కృపకు పాత్రులు కావాలని అర్చకులు శ్రీకాంతాచార్యులు తెలిపారు.

## నిర్భయంగా ఓటు వేయండి : సీఐ కుమార్

**వాజేడు, మార్చి 20, ప్రభాతవార:**
రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేయాలని, సీఐ బండారు కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రలోబాలకు లోనుకాకుండా ఓటు వేయాలని, డబ్బు, మద్యం ఎరవేయడానికి ఎవరైనా ప్రయత్నిస్తే తీవ్ర చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రలోబాలకు గురి చేయాలని ఎవరైనా ప్రయత్నిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వాజేడు ఎస్ఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ తిరుపతిరావు, సీఆర్‌పిఎఫ్, సివిల్ పోలీస్ బృంధాలు పాల్గొాయి.




# ములుగు వార్త

## రోజువారీ ఆహారంలో చిరుధాన్యాలు చేర్చుకోవాలి

### ములుగు సిడిపిఓ కందుల స్వాతి



**ములుగు, మార్చి 19, ప్రభాతవార్త :**
ప్రతి రోజు ఆహారంలో చిరుధాన్యాలు చేర్చి తినడం వలన ఐరన్ పుష్కలంగా లభిస్తుందని, దీనితో రక్తహీనతకు చెక్ పెట్టవచ్చని సిడిపిఓ స్వాతి అన్నారు. పోషన్ పక్షం కార్యక్రమంలో భాగంగా మంగళవారం ములుగు బస్టాండ్ లో ములుగు సిడిపిఓ, ఐసిడిఎస్ ఆధ్వర్యంలో చిరుధాన్యాల ప్రాముఖ్యత గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కందుల స్వాతి మాట్లాడుతూ మారుతున్న కాలంలో చాలా మంది అనారోగ్యాల పాలవుతున్నారని ప్రతి ఒక్కరు పౌష్టికాహారం తీసుకోవాలని, ప్రధానంగా రోజు వారీ ఆహారంలో చిరుధాన్యాలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ భాగ్యలక్ష్మీ, అరుణ, సరస్వతి, సిసిఐ రాణి తదితరులు పాల్గొన్నారు.

## కారు ఓనర్ల సమస్యలు పరిష్కారానికి కృషిచేస్తా

### ఓనర్ల సంఘం గౌరవ అధ్యక్షులు బాదం ప్రవీణ్



**ములుగు, మార్చి 19, ప్రభాతవార్త :**
కారు ఓనర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కారు ఓనర్ల సంఘం గౌరవ అధ్యక్షుడిగా ఎన్నికైన బాదం ప్రవీణ్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని డిఎల్ఆర్ గార్డెన్‌లో శ్రీ సమ్మక్క సారలమ్మ కారు ఓనర్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మేకల సంజీవ ఆధ్వర్యంలో మంగళవారం కారు ఓనర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బాదం ప్రవీణ్ మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకంతో జిల్లా గౌరవ అధ్యక్షుడిగా నియమించినందుకు సంతోషంగా ఉందని అన్నారు. మీ కష్ట సుఖాల్లో తోడు నీడగా ఉంటానని, నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఎల్లవేళల అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు. కారు రిజిస్ట్రేషన్, డ్రైవింగ్ లైసెన్స్, ఫిట్‌నెస్ సంబంధించి ఏదైనా కూడా తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు బొమ్మగాని భాస్కర్, ప్రధాన కార్యదర్శి లోకు రాజేశ్, కార్యదర్శి ఉప్పుల రాజు, జాయింట్ సెక్రటరీ మాట్ల బద్రి, ముఖ్య సలహాదారులు అఫ్రోజ్ ఖాన్, మీడియా ఇంచార్జి గుగ్గిళ్ల సుజన్, కమిటీ సభ్యులు బండ సురేష్, రమేష్, కోమల్ రెడ్డి, అజ్మీరా రామ్ సింగ్, అజ్మీర కిషోర్ నాయక్, రాజేందర్, నన్నబోయిన రాజేందర్, పొడిశెట్టి రాజేందర్, ముసినిపల్లి శ్రావణ్, తరుణ్, రమేష్, కిరణ్, క్రాంతి కుమార్, పిట్టల గిరి, కుమార స్వామి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల అభ్యున్నతే కాంగ్రెస్ లక్ష్యం

**ఆత్మకూర్, ప్రభాతవార్త:**



పేద ప్రజల అభ్యునతి పాడుపడే పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని ఆత్మకూరు పి,ఎ సి ఎస్ చైర్మన్ ఏరుకొండ రవిందర్‌గౌడ్ అన్నారు. మంగళవారం రవిందర్‌గౌడ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వంలో నీరుపేదలకు విద్యుత్,ఉచిత బస్సు ప్రయాణం,వంటగ్యాస్‌కు రాయితి ఇందిరమ్మ ఇల్లు పథకాలు పేదల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు పేదల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు తెస్తుందని కాంగ్రెస్ హయంలోనే అరోగ్యశ్రీ, ఉపాది హామీ పథకాలు పేదలకు అందిచ్చిన చరిత్ర ప్రజలు మరిచిపోలేదని గుర్తుచేశారు.రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకునేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు.

## వేతనాలు చెల్లించాలని ఎన్‌హెచ్‌ఎం వైద్య సిబ్బంది నిరసన



ఏటూర్‌నాగారం, మార్చి 19, ప్రభాతవార్త: తెలంగాణ వైద్య, ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులు తమ వేతనాలు వెంటనే చెల్లించాలంటూ డిమాండ్ చేస్తూ మంగళవారం ఏటూర్‌నాగారం సామాజిక వైద్యశాల ఎదుట నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగు నెలల నుండి జీతాలు చెల్లించకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారిందని, చాలీ చాలని వేతనాలతో ఇబ్బందులు పడుతున్న మాకు నాలుగు నెలల జీతాలు చెల్లించకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి వెంటనే వేతనాలు చెల్లించి ఆదుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గంగా భవానీ, మాధవి, శ్వేత, మానస, బతుకమ్మ, విజయ్ కుమార్, గంగాధర్, భద్రయ్య, ప్రభుదాస్, అరుణ్, దేవేందర్, సునీల్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సబ్‌స్టేషన్ తనిఖీచేసిన సీఎండీ

రఘునాథపల్లి, మార్చి19 ప్రభాతవార్త : మండలంలోని ఖిలాషాపురం 33/11కేవి సబ్‌స్టేషన్‌ను సీఎండి కర్నాటి వరుణ్‌రెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈసందర్భంగా ఆయన పలు రికార్డులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి నాణ్యమైన విద్యుత్ అందిస్తూ ఏమైనా సాంకేతిక సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించాలన్నారు. ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోకుండా సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతు చేసే సమయంలో సకాలంలో పనిపూర్తి చేసి విద్యుత్ సమస్యలను తొలగించాలన్నారు. వేసవికాలంలో నీటి ఎద్దడి ఉంటుందని గ్రామ పంచాయతీ బోరు బావులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించి ప్రజల దాహార్తిని తీర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ వేణుమాధవ్, జనగామ డీఈలు, ఏడీఈలు, ఏఈలు సిబ్బంది పాల్గొన్నారు.



## నాయిబ్రాహ్మణులకు రుణపడి ఉంటా

### మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

పోచమ్మ మైదాన్, మార్చి 19, ప్రభాతవార్త: నాయి బ్రాహ్మణులకు రుణపడి ఉంటానని మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. వరంగల్ తూర్పు నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు ఎలకంటి సతీష్ ఆధ్వర్యంలో వరంగల్ తూర్పు నాయి బ్రాహ్మణ వారి కాకతీయ పరపతి సంఘం 2వ వార్షికోత్సవం 26వ డివిజన్‌లోని ఓ ప్రయివేట్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో నాయి బ్రాహ్మణుల తన మీద చూపించిన ప్రేమ మరువలేనిదన్నారు. తనకోసం కష్టపడ్డ వారికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను అన్నారు. ముఖ్యంగా నాయి బ్రాహ్మణుల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని, అంతేకాకుండా సంఘం అవసరాలకై ఎంతకైనా కొట్లాడుతానన్నారు. రానున్న రోజుల్లో మంచి పరిణామాలు జరగబోతున్నాయన్నారు. ఎవరూ కూడా అధైర్య పడవద్దని మాజీ ఎమ్మెల్యే నరేందర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ రాష్ట్ర అధ్యక్షుడు నరేందర్, వివిధ జిల్లాల సభ్యులు, వరంగల్ తూర్పు నాయి బ్రాహ్మణులు పాల్గొన్నారు.





## శాంతి భద్రతల పరిరక్షణే పోలీసు కర్తవ్యం

### ఏనుమాముల పోలీసు స్టేషన్ పరిధిలో సిఆర్‌పిఎఫ్ పోలీసులతో కవాతు : ఏసిపి తిరుపతి

పోచమ్మ మైదాన్, మార్చి 19, ప్రభాతవార్త: రాబోయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో వరంగల్ సిపి అంబర్ కిశోర్ ఝూ ఆదేశాల మేరకు ఏసిపి తిరుపతి నేతృత్వంలో ఏనుమాముల పోలీసు స్టేషన్ ఇన్స్‌పెక్టర్ ఆధ్వర్యంలో సిఆర్‌పిఎఫ్ పోలీసులతో కలిసి ఏనుమాముల పోలీసు స్టేషన్ పరిధిలోని ప్రాంతాల్లో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ పులి రమేష్ మాట్లాడుతూ ప్రజల్లో శాంతి భద్రతల పట్ల ఎలాంటి అపోహలు లేకుండా ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడానికి అలాగే ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడం కోసం మంగళవారం కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించడం జరిగిందని సిఐ తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్ఐలు పోగుల శ్రీకాంత్, రాజు, నర్సింహారావు, సిబ్బంది పాల్గొన్నారు.





## రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పోరేషన్ చైర్మన్‌కు సత్కారం

విద్యావిభాగం, మార్చి19, ప్రభాతవార్త:- సామాన్య రైతు కుటుంబంలో జన్మించి ఉన్నత విద్యను అభ్యసించి గ్రానైట్ వ్యాపారంలో రాణించి, రాష్ట్ర చిన్నతరహా పరిశ్రమల అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహించి ఎందరికో సుపరిచితులైన రాయలనాగేశ్వరరావు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్‌గా ఎన్నికైన శుభ సందర్భంగా న్యూవిజన్ విద్యాసంస్థల చైర్మన్ సిహెచ్.జి.కె.ప్రసాద్, శ్రీమంతా గ్రూప్ చైర్మన్ పుసులూరి నరేందర్ వారిని కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తాళ్లూరి కోటేశ్వరరావు, కిషన్‌రావులు పాల్గొన్నారు.

## ఏటూరునాగారం వార్త

మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

## దశ దిన కర్మలకు సహాయం అందించిన పెస్టిసైడ్స్ సీడ్స్ యూనియన్



ఏటూర్‌నాగారం, మార్చి 19, ప్రభాతవార్త: మండల కేంద్రంలో పెస్టిసైడ్స్ కంపెనీలో పనిచేస్తున్న జనగాం చెన్నేశ్వరరావు తల్లి ఇటీవలే మృతి చెందారు. పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ యూనియన్ అధ్యక్షులు భైరెడ్డి మల్లారెడ్డి ఆ కుటుంబం ఆర్థిక పరిస్థితిని తెలుసుకొని ఆమె దశ దిన కర్మలకు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఏటూర్‌నాగారం, మంగపేట మండలాల యూనియన్ సభ్యుల సహకారంతో యూనియన్ అధ్యక్షులు భైరెడ్డి మల్లారెడ్డి ఆధ్వర్యంలో బియ్యం, నిత్యవసర సరుకులను మంగళవారం ఆ కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బేగ రవి, పోలూరి సంతోష్, బాలకృష్ణ, బొల్లె మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## అష్టదళ పాద పద్మారాధన పూజ



చిల్పూర్, మార్చి19 ప్రభాతవార్త : చిల్పూర్ మండలకేంద్రంలోని శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి సన్నిధిలో భాగంగా 2024 బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతీ మంగళవారం నిర్వహించే స్వామిరికి అష్టదళ పాదపద్మారాధన పూజను, 108సువర్ణ పద్మాలతో పూజను ఈరోజు కూడా ఆలయ అర్చకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి బి.లక్ష్మీప్రసన్న, ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ యాదవరెడ్డి, సభ్యులు అర్చకులు బి.రవీందర్‌శర్మ, సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది, గ్రామస్థులు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## సిపిఐ సీనియర్ నాయకుడు మృతి

కార్పొరేషన్,మార్చి19, ప్రభాతవార్త:- నగర పాలక సంస్థ పరిధిలో రామన్నపేట 60వడివిజన్‌కు చెందిన సిపిఐ సీనియర్ నాయకుడు గుడవర్తి ఎర్రయ్య(76) అనారోగ్యంతో ఇంటి వద్ద మంగళవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న జిల్లా కార్యవర్గ సభ్యులు సింగు నర్సింహారావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు బోజెడ్ల సూర్యం మృతదేహాన్ని సందర్శించి ఎర్రజెండా కప్పి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో పార్టీ ఎదుగదలకు ఆయన చేసిన సేవలను కొనియాడారు.ఎన్ని ఒడిదుడుకులైనా తట్టుకొని పార్టీకి అండగా ఉన్నారు.ఇటువంటి వ్యక్తి మృతి చెందడం పార్టీకి తీరని లోటని వారు పేర్కొన్నారు. ఆయన కుటుంబానికి సిపిఐ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు.మృతుడికి భార్య ముగ్గురు కుమారులు ఉండగా వారందరు పార్టీలో క్రియాశీలకంగా కొనసాగుతున్నారు.



నివాళులు అర్పించిన వారిలో సిపిఐ నాయకులు పిట్ట కృష్ణ మూర్తి, నూనె శశిధర్, బోడ వీరన్న, టి.కృష్ణారావు, ఆరెంపుల కొరవి, భూక్య భాగ్య,కాంగ్రెస్ నాయకులు రమేష్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో కష్టానికి తగిన ప్రతిఫలం లభిస్తుంది

### -బెల్లయ్యనాయక్‌ను కలిసిన మానుకోట కాంగ్రెస్ నేతలు

*మహబూబాబాద్,మార్చి19,ప్రభాతవార్త*

కష్టానికి తగిన ప్రతిఫలం తప్పకుండా అందుతుందని దీనికి రాష్ట్ర ఆదివాసి చైర్మన్ తేజావత్ బెల్లయ్యనాయక్‌కు గిరిజన సహకార ఆర్థిక సంస్థ అభివృద్ధి చైర్మన్ పదివి దక్కడమే అందుకు నిదర్శనం అని మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఆదివాసి కాంగ్రెస్ ఇంచార్జ్ గుగులోతు వెంకట్‌నాయక్ అన్నారు. మంగళవారం హైద్రాబాద్‌లోని బెల్లయ్యనాయక్ స్వగృహంలో వారిని మర్యాదపూర్వకంగా కలసి పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొంతకాలంగా ఎలాంటి కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి పదవులు రాక పోయినా ఓపికతో పార్టీ నాయ కులందరిని కలుపుకపోయి ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజ యంలో నియోజక వర్గంలో కీలకపాత్ర పోషించారని కొని యాడారు. అతని కష్టాన్ని, ఓర్పును, పని తీరును గమనించిన పార్టీ అధినాయకత్వం గిరిజర సహకార సంస్థ అభివృద్ధి చైర్మన్ పదవి కట్టబెట్టి గౌరవించారన్నారు. అయితే ఇతనిపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ముచేయకుండా ఆ పదవికే



వన్నెతెచ్చేలా కృషిచేస్తారని వారు అన్నారు. ఆయన వెంట పట్టణ ఓబిసి అధ్యక్షుడు లింగాల వీరభద్రంగౌడ్, పట్టణ ఎస్టిసెల్ అధ్యక్షుడు తేజావత్ శంకర్‌నాయక్, నారాయణ నాయక్, నరేష్‌నాయక్, కొత్త యుగంధర్‌రెడ్డి, కళ్లెం మధుసూదన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# 10వ తరగతి పరీక్షా నిర్వహణను పరిశీలించిన కలెక్టర్

*ములుగు, మార్చి 19, ప్రభాతవార్త :*

ములుగు జిల్లా కేంద్రం లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసి, పరీక్ష నిర్వహణ తీరును పరిశిలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూడాలని తెలిపారు. పరీక్షా కేంద్రంలో సెల్ ఫోన్ అనుమతి లేదని, ఎవరు కూడా సెల్ ఫోన్ తీసుకుపోవడానికి వీలులేదని అన్నారు. ఎండల దృష్ట్యా వైద్య శిభిరం వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్‌లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ఎక్కడ పొరపాట్లకు తావివ్వకుండా నిబంధనల మేరకు పరీక్షల నిర్వహించాలని తెలిపారు. పరీక్షా పత్రాలు, జవాబు పత్రాల రవాణా పోలీస్ ఎస్కార్ట్‌తో చేయాలని, భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా 21 పరీక్షా కేంద్రాల్లో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులు మొత్తం 3088 మంది విద్యార్థులక గాను 3081 మంది విద్యార్థులు హాజరైనారని, 7 గురు మంది



విద్యార్థులు గైర్హాజరయ్యారని కలెక్టర్ తెలిపారు. 21 మంది చీఫ్ సూపరిండెంట్‌లు, 21 మంది శాఖాధికారులు, 2 ఫయింగ్ స్క్వాడ్‌లు, 6 సిట్టింగ్ స్క్వాడ్‌లు, 200 మంది ఇన్విజిలేటర్లు నియమించామన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పరీక్షల సహాయ నియంత్రణ అధికారి అప్పని జయదేవ్, చీఫ్ సూపరిండెంట్ తిరుపతి, డీఓ రవీందర్ పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో ఎంపీడీవోలు, ఎంపీవోలు యాక్షన్‌ప్లాన్ రూపొందించాలి

### - ప్రతీ బుధవారం జీపీ సెక్రటరీ అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీచేయాలి

### -జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్ భాషా

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

ప్రతీ బుధవారం గ్రామపంచాయతీ సెక్రటరీ తప్పనిసరిగా అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి తనిఖీ చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా అన్నారు. మంగళవారం జిల్లాలోని కలెక్టర్ కార్యాలయంలోని ప్రదాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్‌తో కలిసి ఎంపీ డీవోలు, ఎంపీ ఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 1నుంచి కొత్త సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో ఈజేఎస్ లేబర్ వర్క్‌పై రూ.200సగటు రేటును నిర్ణయించా లని అధికారులను ఆదేశించారు. పది రోజుల్లో ఈజీఎస్ పెండింగ్ పనులన్నీ పూర్తి చేయాలని ఆన పేర్కొన్నారు. జిల్లాను పరిశుభ్రతలో ముందంజలో నిలుపాలని పేర్కొన్నారు.

**-గ్రామాల్లో పరిశుభ్రత పాటించాలి.:**

గ్రామాల్లో శానిటేషన్ పనులను ఎప్పటికప్పుడు ఎంపీఓలు పర్యవేక్షించాలని, పూడికలు తీయించి బావులు పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. అలాగే రోడ్లపై చెత్తను తొలగించాలని తెలిపారు.

**-నిరంతరం తాగునీటి సరఫరా అందించాలి..:**

ఎండాకాలం దృష్ట్యా సమ్మర్ యాక్షన్ ప్లాన్‌ను రూపొందించాలని, తాగునీటి సరఫరా నిరంతరం అందించాలని, తాగునీరుకు ఇబ్బంది లేకుండా మరమ్మతులు చేపట్టాలని, ప్రతీ వీటిపై ధ్రువీకరణ రిపోర్టును ఇవ్వాలని తెలిపారు.

**-టాయిలెట్స్ నిర్మాణం త్వరితగతిన పూర్తిచేయాలి..:**

జిల్లాలో ఐహెచ్‌హెచ్‌ఎల్ కింద పెండింగ్‌లో ఉన్న 1127టాయిలెటన్స నిర్మాణం త్వరి తగతిన పూర్తి చేయాలని, ఎప్పటికప్పుడు ఈ నిర్మాణ పనులను ఎస్బీఎం కోఆరినడనేటర్‌లు పర్యవేక్షించి వీటి నిర్మాణాలపై అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు.



**- నర్సరీల్లో మొక్కలకు నీరందించాలి..:**

నర్సరీల్లోని మొక్కలకు ఎప్పటికప్పుడు నీరు అందించాలని, ఫెన్సింగ్ పనులు పకడ్బందీగా పూర్తి చేయాలని అన్నారు. పల్లెప్రకృతి వనాలు, వైకుంఠధామాల్లో పిచ్చిమొక్కలను తీయించాలన్నారు. పచ్చదనానికి మొక్కలను నాటి నీరు అందించి వాటిని పర్యవేక్షించాలని వివరించారు. ఈనెల 26లోపు ఎంపీడీఓలు రిపోర్టు ఇవ్వాలని తెలిపారు.

**- వందశాతం పన్నులు వసూలు చేయాలి..:**

జిల్లాలో 96శాతం ఇల్లు, నల్లా పన్నులు వసూలైనట్లు ఆయన తెలిపారు. ఈనెల 24వరకు 100శాతం వసూళ్ల పూర్తవ్వాలని అధికారులను ఆదేశించారు. షాపులు, హోటళ్లు, రెస్టారెంట్ల యజమానులు ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని, లేదంటే చట్టప్రకారం చర్యలు చేపట్టి షాపులను మూసివేయాలని పేర్కొన్నారు. సంబంధిత ట్యాక్స్ వివరాలను రిజిష్టర్‌లలో నమోదు చేయాలని సూచించారు.

**-అమ్మ ఆదర్శపాఠశాల కమిటీల ఏర్పాటు..:**

ప్రతీ తరగతి నుంచి ముగ్గురు అమ్మలు ఈ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలో ఉంటారని ఆయన పేర్కొన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కొరకు రూ.25వేల వరకు టెండర్లు లేకుండా సంఘాలతో అందిస్తామని, రూ.25వేల నుంచి లక్ష వరకు ఎంపీడీవోలు ఆమోదించవచ్చని ఆయన తెలిపారు. సమావేశంలో డీపీవో రంగాచారి, జడ్పీ సీఈవో అనిల్‌కుమార్, డీడబ్ల్యుఓ జయంతి, ఆర్డీవో మొగులప్ప, అన్ని మండలాల ఎంపీడీవోలు, ఎంపీవోలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ మాసోత్సవాలు

*తరిగొప్పుల, మార్చి19 ప్రభాతవార్త :*

మండలపరిధిలోని అంగన్‌వాడీ కేంద్రం-2, బంజేరుపల్లి అంగన్‌వాడీ తదితర సెంటర్లలో పోషణ మాస పక్షోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు కె.అంజమ్మ, డి.లక్ష్మీ మాట్లాడుతూ మహిళల్లో ఉండే రక్తహీనత నివారించుటకు ఆకుకూరలు, పండ్లు, కూరగాయలు, పాలు,తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉండే పదార్థాల తయారీ గురించి వివరించారు. అంగన్‌వాడీ సెంటర్‌లో అందించే బాలామృతం వాడటం వల్ల కలిగే లాభాలు, తల్లి గర్భం దాల్చినప్పటి నుంచి తీసుకునే జాగ్రత్తలు, ఆహార, విశ్రాంతి పద్ధతులు, బిడ్డకు ముర్రుపాల ప్రాముఖ్యత గురించి వివరించి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో బాలింతలు, తల్లులు, గర్భిణీలు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## లొంగిపోయిన మావోయిస్టు పార్టీ సభ్యురాలు షేక్ ఇమాంబి(జ్యోతక్క)

*మహబూబాబాద్,మార్చి19,ప్రభాతవార్త*



సిపిఐ మావోయిస్టు పార్టీ సభ్యురాలు షేక్ ఇమాంబి(జ్యోతక్క) మంగళ వారం జిల్లా ఎస్పి సుధీర్‌రాం నాథ్‌కేకన్ వద్ద లొంగిపోయింది. ఈ సందర్భంగా ఎస్పి వివరాలు వెల్లడిస్తూ జిల్లాలోని ఖానాపురం మండలం బుధరావుపేట శివారు మనుబోతుల గడ్డకు చెందిన షేక్ ఇమాంబి సిపిఐ పార్టీ ప్రభావానికి లోనై పార్టీలో చేరారన్నారు. ఇప్పుడు ప్రశాంతమైన జీవితాన్ని గడపడానికి లొంగిపోవడం జరిగింద న్నారు. నక్సల్స్ తమ వ్యక్తిగత సమస్యల పరిష్కారం కోసం అమాయక ప్రజలను ప్రభావితం చేసి దోపిడి చేసేందుకు ప్రయత్నిస్తున్నారని వారిని తమ స్వార్ధ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటున్నారని అన్నారు. సిపిఐ మావోయిస్టు పార్టీ యొక్క హానికరమైన భావజాలానికి ఎవరు కూడా బలి కావొద్దన్నారు. శాంతియుత జీవనం గడుపాలని బయటకు వచ్చిన వారికి సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు.

## దుర్గమ్మ గుడిని ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి

*నెక్కొండ, మార్చి 19, ప్రభాతవార్త*



మండలంలోని నెక్కొండతండాలో నూతనంగా ఏర్పాటు చేసిన దుర్గమ్మ గుడి ప్రారంభోత్సవంలో విగ్రహదాత నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పత్తిపాక గ్రామంలో నిర్వహిస్తున్న దుర్గమ్మ ఉత్సవాలకు హాజరై పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి నియోజకవర్గం కన్వీనర్ తక్కళపల్లి రవీందర్‌రావు, మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీష్‌రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు పెండ్యాల ప్రసాద్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండి శివకుమార్, మండల నాయకులు, కుసుమ చెన్న కేశవులు, కొల్లు వెంకటసుబ్బారెడ్డి, ఈదునూరి సాయికృష్ణ, చల్ల పాపిరెడ్డి, మేరుగు విజయ్, బొమ్మరబోయిన రమేష్, రావుల మహిపాల్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, బాలనే ప్రశాంత్, నియోజకవర్గ నాయకులు మండల నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై జాగ్రత్త వహించాలి

*తరిగొప్పుల, మార్చి19 ప్రభాతవార్త :*

సాంకేతికత నానాటికి పెరిగిపోతున్నా సైబర్‌నేరాలు జరుగుతూనే ఉన్నాయని, దీనిపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తరిగొప్పుల ఎస్ఐ అయ్యల శ్వేత అన్నారు. మండలకేంద్రంలోని స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు మంగళవారం రోజున సామాజిక దురాచారాలు, మూఢనమ్మకాలు, సైబర్ నేరాలు తదితర అంశాలపట్ల పాటలరూపంలో కళాజాత నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రాచీన కాలంలో భౌతికంగా దాడులు చేసి దొంగతనాలకు పాల్పడే వారని, ప్రస్తుత కాలంలో టెక్నాలజీని ఉపయోగించి నేరాలకు, దొంగతనాలకు పాల్పడుతున్నారని అన్నారు. ఇలాంటి నేరాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ మోసాలపట్ల గ్రామ గ్రామాన తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్న కళాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ లక్ష్మణ్ నాయక్, సురేష్, కళాజాత టీం లీడర్ తిప్పర్తి శ్రీనివాసులు, కళాకారులు గద్దర్ సాంబయ్య, గడిపె బాలయ్య, బావండ్లపల్లి చిరంజీవి, ముక్కెర సంపత్‌కుమార్, విజయ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో టెన్త్ పరీక్షలకు ఆరుగురు విద్యార్థుల గైర్హాజరు

**- పరీక్షా కేంద్రాలను తనిఖీచేసిన కలెక్టర్**

*జనగామ టౌన్, మార్చి19 ప్రభాతవార్త :*

జనగామ జిల్లాలో జరుగుతున్న పదవ తరగతి పరీక్షలకు రెండవ రోజైన మంగళవారం ఆరుగురు విద్యార్థులు గైర్హాజరైనట్లు జిల్లా విద్యాశాఖాధికారి రాము తెలిపారు. జిల్లాలోని 41పరీక్షా కేంద్రాలలో ద్వితీయ భాషా పరీక్షలో జిల్లాలో రెగ్యులర్ విద్యార్థులు మొత్తం 6,698మంది విద్యార్థులకు గాను 6,692మంది విద్యార్థులు హాజరు కాగా, ఆరుగురు విద్యార్థులు మాత్రం గైర్హాజరుతో 99.91శాతం హాజరైనట్లు డీఈవో రాము తెలిపారు. ఈసందర్భంగా జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో గల ఎ, బి, ధర్మ కంచ ఉన్నత పాఠశాలలోని పరీక్షా కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. అదే విధంగా రాష్ట్ర పరిశీలకురాలు విజయలక్ష్మీబాయి అడిషనల్ డైరెక్టర్ జనగామలోని సంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఎ, బి కేంద్రాలతో పాటు సెయింట్ మెరీస్, సాన్‌మారియా పాఠశాల కేంద్రాలను సంద ర్శించి పరిశీలించారు. అలాగే ప్రత్యేక తనిఖీ బృందాలు 16పరీక్షా కేంద్రాలను సంద ర్శించినట్లు, జిల్లా విద్యాశాఖ అధికారి రాము 8పరీక్షా కేంద్రాలను సందర్శించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారితోపాటు ప్రభుత్వ పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ రవికుమార్ ఉన్నట్లు తెలిపారు



# పదవ తరగతి పరీక్షా కేంద్రాలను సందర్శించిన సీపీ

*ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:*

సోమవారం నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కావడంతో పరీక్షలు నిర్వహిస్తున్న పరీక్ష కేంద్రాలను వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్‌ఝా క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా హనుమకొండలోని మార్కజీహై స్కూల్‌లో పరీక్షా కేంద్రం వద్ద పోలీస్ బందో బస్తుతో పాటు పరీక్షలు సజావుగా జరిగేందుకు అధికారులు తీసుకుంటున్న చర్యలపై పోలీస్ కమీషనర్ పర్యవేక్షించారు. పరీక్షలను పురస్క రించుకొని పరీక్షా కేంద్రాల పరిసరాలపై పోలీసులతో పాటు, ఇన్విజిలేటర్లు దృష్టి పెట్టాలని, సెక్షన్ 144 అమలులో ఉన్నందున పరీక్షా కేంద్రాల పరిసరాల్లో ప్రజలు గుంపులుగా ఉండకుండా జాగ్రత్త పడాలని అలాగే అనుమతులు లేకుండా సభలు సమావేశాలు నిర్వహించడం చేయరాదని, ముఖ్యం పరీక్షలు జరుగుతున్న సమయంలో పరీక్షా కేంద్రాల పరిసరాలను నో సెల్ ఫోన్ జోన్‌గా పరిగణలోకి తీసుకోవడంతో పాటు పరీక్ష కేంద్రం పరిసరాల్లో జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని, ముఖ్యంగా సీసీ కెమెరాల పనితీరుపై సంబంధిత పరీక్షా కేంద్రం అధికారులు ఎప్పటికప్పుడు పర్య వేక్షిం చాలని పోలీస్ కమీషనర్ తెలిపారు.



# ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

*ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:*

వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులోని ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను భద్రపిచిన స్ట్రాంగ్ రూమ్‌లను త్రైమాసిక తనిఖీలలో భాగంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ వివిధ రాజకీయా పార్టీల ప్రతినిధులతో కలిసి మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు స్ట్రాంగ్ రూములలో భద్రపరిచిన ఈవీఎంలను వాటికి సంబంధించిన రికార్డులను కలెక్టర్ పరిశీలించారు.



హనుమకొండ జిల్లాకు సంబంధించి స్ట్రాంగ్ రూములలో భద్రపరిచిన ఈవీఎంలను కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్స్, వివి ప్యాట్ల గురించి రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివ రించారు. తనిఖీల అనంతరం స్ట్రాంగ్ రూము లకు రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సీల్‌వేశారు. ఈ కార్యక్రమంలో అడీషనల్ కలెక్టర్ వెంకట్‌రెడ్డి, ఆర్డీవోలు వెంకటేష్, ఆరాయణ, తహసీల్దార్, విజయ్ కుమార్, భాస్కర్, కలెక్టరేట్, ఏవో సత్య నారాయణ, ఎన్నికల విభాగం నయాబ్, తహ సీల్దార్లు, సతతోష్, శ్యాం, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేస్తాం

**-మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్**

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

పదవులు ఉన్నా లేకపోయినా ప్రజల పక్షాన ఎల్లప్పుడు వెన్నుదన్నులా ఉండి నిరంతరం పోరాటం చేస్తామని మాజీ ప్రభుత్వ చీఫ్‌విప్, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. మంగళవారం కేసిఆర్ ఫోటోతో గెలిచిన నాయకులు ఇప్పుడు పార్టీ మారుతున్నారు. పార్టీ మారిన నాయకులతో క్యాడర్ పోవట్లేదు. పచ్చని చెట్టుకు ఎండిపోయిన ఆకుల రాలిపోయినట్లు పోతున్నారు. మళ్ళీ చెట్లు చిగురిస్తుందని, కాయలు, కాస్తాయి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎండిపోయిన పొలాలు, కాలి పోతున్న మోటర్లు, కనిపిస్తున్నాయి. ప్రజల పక్షాన పోరాడు తామన్నారు. రాష్ట్రంలోని చోటా బాచ్ కేంద్రంలోని బడా భాయ్ కలిసి కేసిఆర్ మీద కుట్ర చేస్తున్నారు. నేను ఫుల్‌టైం పొలిటీషియన్‌ను, వ్యాపారాలు లేవు. పార్ట్‌టైం, పొలిటీషియన్‌లు పార్టీ మారిన వచ్చే నష్టం లేదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# వర్ణం.. ఇదేమి విచిత్రం

*మొదటి పేజీ తరువాయి :*

నిర్మాణాన్ని పడగొట్టాలని అధికార పార్టీ ప్రజాప్రతినిధులు ఒత్తిళ్లు తెచ్చారంటే అసలు ఏమి జరిగిందనేది వరంగల్ టౌన్‌లో టాక్ ఆఫ్‌ది టౌన్‌గా చర్చ జరుగుతోంది.

**కలెక్టర్‌కు ఫిర్యాదుతో..**

ప్రజాసంఘాలు, కొంత మంది ప్రముఖులు వరంగల్ కలెక్టరేట్ గ్రీవెన్స్‌లో వర్ణం షాపింగ్ మాల్‌పై ఫిర్యాదు చేశారు. ప్రజల ఒత్తిడితో బల్దియా అధికారులు షాపింగ్ మాల్ రోడ్డు ముందు భాగంలో ఉన్న రేలింగ్‌ను పడగొట్టారు. మిగతా చర్యలు తీసుకోకుండా భవన యజమాని కార్పొరేషన్ అధికారులు, ప్రజాప్రనిధులను మెనేజ్ చేశారంటూ ఆరోపణలు వినవస్తున్నాయి. అక్రమ నిర్మాణమని.. ఈ భవనాన్ని పడగొట్టమని ఒత్తిడి తెచ్చిన ప్రజాప్రతినిధులే ఇప్పుడు ఆ వ్యాపారికి అండగా నిలుస్తున్నారని ఆరోపిస్తున్నారు. వ్యాపారి భవనాన్ని పడగొట్టమన్న ప్రజాప్రతినిధులు ఏ స్థాయిలో ప్రభావితం చేశారోనని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా బడా వ్యాపారికి కొమ్ముకాస్తున్న ప్రజాప్రతినిధులు, బల్దియా అధికారులు స్పందించి ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్న అక్రమ నిర్మాణాన్ని తొలగించాలని కోరుతున్నారు. లేనిచో పెద్ద ఎత్తున్న ఆందోళనలు చేస్తామని హెచ్చరిస్తున్నారు.




# చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి

*నెక్కొండ, మార్చి 19, ప్రభాతవార్త*



మండలంలోని పత్తి గ్రామానికి చెందిన బొమ్మరమైన నగేష్ హరిచందన్ ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి వేడుకకు హాజరై వారి కూతుళ్ల సితార-సంజన చెవులు చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్ర మంలో నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, మండల అధ్యక్షుల పెండ్యాల హరిప్రసాద్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండి శివకుమార్, మండల నాయకులు కుసుమ చెన్నకేశవులు, చల్లాపాపిరెడ్డి, ఈదునూరి సాయికృష్ణ, మేరుగు విజయ్, కొల్లి వెంకటసుబ్బారెడ్డి, మెట్టు నరసింహారెడ్డి, ఈదునూరి ప్రభాకర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్‌బాల్నె ప్రశాంత్ చిన్నారులను ఆశీర్వదించారు.

# చిన్న కాళేశ్వరం పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



చిన్న కాళేశ్వరం పంప్ హౌస్ మరమ్మత్తు పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మహాదేవపూర్ మండల పరిధిలోని, బీరాసాగర వద్ద చేపట్టిన చిన్న కాళేశ్వరం పంప్ హౌస్ మరమ్మత్తు పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆ ప్రాజెక్టు ద్వారా దాదాపు 45 వేల ఎకరాలకు సమృద్ధిగా సాగునీరు అందించేందుకు అవకాశం ఉన్నట్లు చెప్పారు. పంప్ హౌస్ లో ఉన్న మూడు మోటర్లు మరమ్మత్తులు జరుగుతున్నట్లు తెలిపారు. ఈ పంప్ హౌస్ ద్వారా మందిరం, ఎర్ర చెరువులకు సాగు నీరు సరఫరా ఉంటుందన్నారు. 65 శాతం పనులు పూర్తి అయ్యాయని, మిగిలిన 35 శాతం పనులు పూర్తి చేయాల్సి ఉన్నట్లు చెప్పారు. రానున్న వానా కాలం వరకు పనులు పూర్తి చేయాలని ఇరిగేషన్ అధి కారులను ఆదేశించారు. అంతకు ముందు మహాదేవపూర్ మండల కేంద్రం లోని ఇరిగేషన్ కార్యాలయంలో ప్రాజెక్టు పనులపై ఇరిగేషన్ అధికా రులతో సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన నిధుల కొరకు ప్రతిపాదనలు అందచేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈ ఈ లు యాదగిరి, తిరుపతిరావు ఏఈ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మైనర్‌కు బైక్ ఇచ్చిన తండ్రికి జైలు

*మొదటి పేజీ తరువాయి :*

వాహనం ఇచ్చిన కారణంగా అతడి తండ్రి సురేష్‌పై పోలీసులు కేసు నమోదు కోర్టులో హాజరుపరిచారు. బాలుడికి బైక్ ఇచ్చిన నందుకు సురేష్‌కు రెండు రోజుల శిక్ష విధిస్తూ న్యాయమూర్తి వీరస్వామి తీర్పునిచ్చారు.

# జనగామ వార్త



## అనుమానాస్పద లావాదేవీలను గుర్తించాలి



జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్ భాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

అనుమానాస్పద లావాదేవీలను బ్యాంకర్లు గుర్తించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్‌తో కలిసి జిల్లాస్థాయిలో బ్యాంకర్లతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యాభైవేల నుంచి పదిలక్షల మధ్య డబ్బు లావాదేవీలు జరిగితే ఖచ్చితంగా రశీదు ఉండాలని పేర్కొన్నారు. 10లక్షల పైన లావాదేవీలు ఉంటే ఆదాయపన్ను శాఖ పరిధిలోకి వెళ్తుందని చెప్పారు. జిల్లాలో దాదాపు 86ఏటీఎంలు ఉన్నాయని, వాటిల్లో డబ్బులు నింపేందుకు వచ్చే సెక్యూరిటీ వ్యాన్‌లను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని పేర్కొన్నారు. ఏజెన్సీలు పెద్దమొత్తంలో డబ్బులు తరలించాలంటే తెలంగాణ సీఈవో నుంచి అనుమతి తప్పనిసరిగా పొందాలన్నారు. లాకర్స్‌లో గోల్డ్‌ను పర్యవేక్షించి క్యాష్ జనరేట్ చేయడానికి క్యూ ఆర్ కోడ్‌ను ఉపయోగించాలని, వెహికిల్ నంబర్‌లను తనిఖీ చేయాలని వివరించారు. అలాగే ప్రతీ రోజు క్యాష్ డిపాజిట్ వివరాలను నమోదు చేయాలని బ్యాంకర్లను ఆదేశించారు. అనంతరం పొలిటికల్ పార్టీల ప్రతినిధులతో సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఎలాంటి ఉల్లంఘనలు, సంఘటనలు చోటుచేసుకున్నా సీ-విజిల్ యాప్‌లో రిపోర్టు చేయాలని సూచించారు. పబ్లిక్ అండ్ ప్రైవేట్ స్థలాల్లో సమావేశాలు నిర్వహించాలన్న గోడలపై రాతలు రాయాలన్నా, ఫ్లెక్సీలు, లౌడ్‌స్పీకర్లు తదితర అంశాలపై సువిధా పోర్టల్‌లో అనుమతి తప్పనిసరిగా పొందాలని ఆయన సూచించారు. ఏప్రిల్ 15వరకు ఫారం 6లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. 85ఏళ్ల పైవారు 12డి ఫారంలో ఆర్డీవో కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని, వారికి ఇంటినుంచి ఓటువేసేందుకు అవకాశం లభిస్తుందని చెప్పారు. ప్రార్థన మందిరాల చోట్లలో ఎలాంటి ప్రచారాలు చేయకూడదని తెలిపారు. అనంతరం జిల్లాలోని ప్రింటర్స్ అండ్ పబ్లిషర్స్ యజమానులతో ఆయన సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఎలక్షన్ పోస్టర్లు, పాంప్లెంట్, ఫ్లెక్సీలు, యాడ్‌లు పేరు అడ్రస్ లేకుండా ప్రింట్ చేయకూడదని, లౌడ్‌స్పీకర్లు, రోడ్‌షోలపై అనుమతి పొందాలని తెలిపారు. ఎవరైనా ఈ నియమ నిబంధనలను వ్యతిరేకిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఎల్‌డీఎం శ్రీధర్, సూపరింటెండెంట్ శ్రీనివాస్, పొలిటికల్ పార్టీల ప్రతినిధులు, బ్యాంకర్లు, ప్రింటర్ యజమానులు, ఎలక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

## నాయిబ్రాహ్మణుల మీద ప్రభుత్వాల చిన్నచూపు..!

నాయిబ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటుకు డిమాండ్



జనగామ టౌన్, మార్చి19 ప్రభాతవార్త :

నాయిబ్రాహ్మణుల మీద గత ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలు చిన్నచూపు చూస్తున్నాయని, ఉమ్మడి రాష్ట్రం నుంచి నేటి తెలంగాణ రాష్ట్రం వరకు అది కొనసాగుతూనే ఉందని నాయిబ్రాహ్మణ సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాయిబ్రాహ్మణ సంఘం జనగామ జిల్లా కార్యాలయంలో జిల్లెల గణేష్ అధ్యక్షతన మంగళవారం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నాయిబ్రాహ్మణుల సమస్యలపై చర్చించారు. అనంతరం వారు మాట్లాడుతూ నాయిబ్రాహ్మణులను అంటరాని వారి కులంగానే చూస్తున్నారని, అప్పటి ఉమ్మడి రాష్ట్రం నుంచి నేటి ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర వరకు అది కొనసాగుతూనే ఉందని, కనీసం నాయిబ్రాహ్మణ ఫెడరేషన్ పాలకమండలి ఏర్పాటుకు నోచుకోవడం లేదని, సొసైటీలకు రుణాలు మంజూరు విషయమై మరుగున పడేశారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొత్తగా బీసీ వర్గాలకు కార్పొరేషన్‌లు ఏర్పాటు చేశారు కానీ అందులో నాయిబ్రాహ్మణులకు మాత్రం చోటులేకుండా చేశారని, ఇప్పటికైనా వీటితోపాటుగా నాయిబ్రాహ్మణ కార్పోరేషన్ ఏర్పాటు చేసి బడ్జెట్ కేటాయించి పాలకమండలి ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అభినాష్, కోశాధికారి అరిగెల శ్రీరాం, జిల్లా సలహాదారులు లక్ష్మీనారాయణ, ప్రభాకర్, వీరస్వామి, జిల్లానాయకులు వెంకటస్వామి, శ్రీనివాస్, రవి, కుమార్, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని కనిక కామ్రేడ్ స్వరాజ్యం

బచ్చన్నపేట, మార్చి19 ప్రభాతవార్త :

ఐద్వా జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బచ్చన్నపేట భూపోరాట కేంద్రంలో కామ్రేడ్ మల్లు స్వరాజ్యం రెండవ వర్ధంతి సభ మండల నాయకురాలు చంద్రకళ అధ్యక్షతన మంగళవారం జరిగింది. కామ్రేడ్ స్వరాజ్యం భూస్వామ్య కుటుంబంలోపుట్టి పేద ప్రజలకోసం భూస్వాములకు వ్యతిరేకంగా దున్నేవాడికే భూమి కావాలని పేదలకు భూములు దక్కాలని ప్రజలకు మహిళలకు సమాన హక్కులు కావాలని దొరల పీడనకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి ప్రజల బాధలనే బతుకమ్మ పాటల రూపంలో చైతన్యపరిచి బాంచెన్ దొర అని ప్రజలచే బంధూకులు చేతపట్టించి ప్రజలను సమీకరించి భూస్వాములను గడగడలాడించిన ధీశాలి స్వరాజ్యం అని కొనియాడారు. ప్రభుత్వ భూములు ప్రజా ప్రతినిధులు, భూస్వాములు ఆక్రమించుకున్నా పట్టించుకోని పోలీసులు నిరుపేదలు గుడిసెలు వేసుకుంటే వారిపై కేసులు పెట్టడం ఏంటని ప్రశ్నించారు.



ఇప్పటికైనా ప్రభుత్వం పేదలు వేసుకున్న గుడిసెలకు అధికారికంగా పట్టాలు ఇచ్చి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. లేనిచో ప్రజలే తగిన బుద్దిచెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు చీర రజిత, కొండా వరలక్ష్మీ, మండల కమిటీ సభ్యులు టి.వెంకట్, శోభ, బుచ్చమ్మ, పద్మ, పుష్ప, లక్ష్మీ, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జీరో బిల్లులు రానివారు పంచాయతీ కార్యదర్శులకు పత్రాలు ఇవ్వాలి

బచ్చన్నపేట, మార్చి19 ప్రభాతవార్త :

మండలంలోని ఆయా గ్రామాల్లో ఎవరికైతే జీరో కరెంటు బిల్లు రాలేదో వారంతా ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు సంబంధించిన పత్రాలు అందచేయాలని ఎంపీడీవో రఘురామకృష్ణ సూచించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ప్రజాపాలనలో దరఖాస్తు చేయడంతోపాటు కరెంటు అధికారుల వద్ద జీరో కరెంటు కోసం దరఖాస్తులు చేసినా కొంత మందికి బిల్లులు వచ్చాయని, వారంతా వెంటనే ఆధార్‌కార్డులు, కరెంటుబిల్లు, ప్రజాపాలన రిసిప్ట్, రేషన్‌కార్డు జిరాక్స్ తీసి ఆ పత్రాలను ఆయా గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులకు అందచేయాలన్నారు. వారు వెంటనే అప్‌లోడ్ చేయడం జరుగుతుందన్నారు. ఈవిషయాన్ని మండల ప్రజలు గమనించాలని ఆయన కోరారు. ఎవరూ మండలకేంద్రానికి రావొద్దని సూచించారు. గ్రామాల్లోనే కార్యదర్శులతో జీరో బిల్లు పథకం పూర్తవుతుందని అన్నారు.

## వాస్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మల్టి మెగా ఉచిత వైద్యశిబిరం



బచ్చన్నపేట, మార్చి19 ప్రభాతవార్త :

మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో వాస్విక్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో హోప్ ఆఫ్ హ్యాండ్ వారి సౌజన్యంతో మల్టీ మెగా ఉచిత వైద్యశిబిరం స్థానిక రైతువేదికలో నిర్వహించారు. ఇందులో లివర్, గుండె శ్వాస సంబంధిత వ్యాధులకు ఉచిత పరీక్షలు నిర్వహించి ఎక్స్‌రేలు తీశారు. బీపీ, షుగర్, జనరల్ దంత, కంటి, రక్త పరీక్షలు నిర్వహించారు. శిబిరంలో సుమారు 560మందికి వైద్యం అందించి కావాల్సిన వారికి మందులు అందచేశారు. అనంతరం ఎస్‌ఐ కె.సతీష్ కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర కిసాన్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్ మాట్లాడుతూ ఇది ప్రజలకు ఉపయోగమైన కార్యక్రమం అని, ఫౌండేషన్ వారు సీసీ కెమెరాల ఏర్పాటులో తమవంతు కృషి చేసి నేరాల అదుపులో సహాయపడాలని కోరారు. కార్యక్రమంలో వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్‌కుమార్, వైస్ చైర్మన్ నూకల భాస్కర్‌రెడినడ, నూకల నర్సి రెడ్డి, డి.వేలాద్రి, ఆముదాల మల్లారెడ్డి, భూపాల్‌రెడ్డి, వడ్డేపల్లి మల్లారెడ్డి, ఇంద్రారెడ్డి, ఉప్పలపాటి హేమంత్, డా.కెన్నెడి, జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తిలో మల్లుస్వరాజ్యం వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

పాలకుర్తి, మార్చి19 ప్రభాతవార్త :

పాలకుర్తి మండలకేంద్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు ఉద్యమాల హరివిల్లు కామ్రేడ్ మల్లు స్వరాజ్యం అని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల నాయకులు సోమసత్యం అన్నారు. నియోజకవర్గంలో మల్లు స్వరాజ్యం రెండవ వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం సీపీఎం ఆధ్వర్యంలో స్వరాజ్యం చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భూమికోసం భుక్తికోసం వెట్టి చాకిరి విముక్తికోసం కమ్యునిస్టుల నాయకత్వంలో సాగిన వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో మల్లు స్వరాజ్యం ముఖ్య భూమిక పోషించారని కొనియాడారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు మాసంపల్లి నాగయ్య, సీఐటీయు నాయకులు ఏనుగతల వెంకన్న, దండిగ పెద్దాపురం, రావర్ల రాజు, మైబు, అబ్బాస్, ఉప్పలయ్య, సారయ్య, మంజుల తదితరులు పాల్గొన్నారు.



## చిన్న అరుణాచలక్షేత్రంలో భద్రాద్రి దేవస్థాన ఈవో ప్రత్యేక పూజలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలం నర్సాపురం గ్రామంలో ఉన్న ద్వాదశ జ్యోతిర్లింగ చిన్న అరుణాచల క్షేత్రాన్ని భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఈవో రమాదేవి మంగళవారం సందర్శించి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన వ్యవస్థాపకుడు శివనాగస్వామి, ఈవో రమాదేవిని మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా స్వామి వారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఆలయ జ్ఞాపికను శివనాగస్వామి ఆమెకు అందజేశారు.



## ఎక్స్-సర్వీస్‌మెన్ అసోసియేషన్ జిల్లా కమిటీ ఎన్నిక

జనగామ టౌన్, మార్చి19 ప్రభాతవార్త :



ఎక్స్-సర్వీస్‌మెన్ అసోసియేషన్ జనగామ జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నట్లు తెలంగాణ రాష్ట్ర మాజీ సైనికుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు లెఫ్టినెంట్ కల్నల్ డాక్టర్ మాచర్ల భిక్షపతి తెలిపారు. నూతనంగా జిల్లా ఎక్స్-సర్వీస్‌మెన్ అసోసియేషన్ కమిటీని మంగళవారం తెలంగాణ రాష్ట్ర మాజీ సైనికుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు లెఫ్టినెంట్ కల్నల్ డాక్టర్ మాచర్ల భిక్షపతి సమక్షంలో నిర్వహించిన సమావేశంలో జనగామ మాజీ సైనికులందరు సమావేశమయ్యారు. ఈసందర్భంగా కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. జనగామ జిల్లా అధ్యక్షులుగా చిర్ర రవీందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా ప్రభాకర్, ప్రధాన కార్యదర్శిగా దరిపల్లి అరవిందాచారి, సంయుక్త కార్యదర్శిగా కృష్ణమూర్తి, కోశాధికారిగా యూసుఫ్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా వెంకటేశ్వర్లు, యూత్ అండ్ స్పోర్ట్స్ సెక్రటరీగా నరేష్, వీరనారి కార్యదర్శి గద్దం కవితలను ఎన్నుకున్నారు.

# ఆరేళ్లయినా పూర్తికాని పాకాల ఆడిటోరియం పనులు

నర్సంపేట, మార్చి 19, ప్రభాతవార్త

అధికారుల అలసత్వం కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో నర్సంపేటలో నిర్మించతలపెట్టిన పాఖాల ఆడిటోరియం పనులు ఆరేళ్లయినా పూర్తికాక పనులు నత్తనడకన సాగుతున్నాయి. నర్సంపేట పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో టియుఎఫ్ఐడిసి నిధుల నుంచి రూపాయలు ఐదు కోట్లు మంజూరి చేయిస్తూ ఏసీ ఆడిటోరియాన్ని నిర్మించాలని నిర్ణయించారు. పట్టణంలోని ద్వారకపేటరోడ్డులో 2019 జులై 10న అప్పటి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చేతుల మీదుగా శంకుస్థాపన చేయించారు. అన్ని పనులు అనుకూలిస్తే రెండేళ్లలో పూర్తికావాల్సిన ఆడిటోరియం పనులు ఆరేళ్లయినా పూర్తికావడం లేదు. రూపాయలు ఐదు కోట్లతో పనులు ప్రారంభించగా కాంట్రాక్టర్ నిధులు సరిపోవనే సాకుతో పనులను పెండింగ్ పెట్టగా మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అదనంగా మరో కోటి రూపాయలు మంజూరి చేయించారు. అత్యాధునికంగా నిర్మాణం చేయాల్సిన ఆడిటోరియం పనులు నత్తనడకన సాగి 90 శాతం వరకు పనులు పూర్తయ్యాయి. పనులను వేగవంతం చేయడంలో ఇంజనీరింగ్ అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి. పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో వందల కోట్లు మంజూరి చేయించినప్పటికి పలు రకాల



భవనాల పనులు పూర్తికాక అసంపూర్తిగానే మిగిలిపోయాయి. అదనపు నిధులు మంజూరి చేయించినప్పటికి కాంట్రాక్టర్ బిల్లులు రావడం లేదనే సాకుతో పనులను నిలిపివేయడంపై పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 90 శాతం పనులు పూర్తి చేసి మిగతా పది శాతం పనులు పూర్తి చేయకుండా పెండింగ్ పెట్టడంతో చేసిన పనులన్ని వృదా అయిపోతున్నాయి. ప్రస్తుతం పనులు నిలిచిపోవడంతో ఎలుకలు పందికొక్కులు సంచరిస్తున్నాయి. నిర్మాణమైన స్లాబ్ ఫ్లోరింగ్ పెచ్చులు ఊడుతున్నాయి. సీలింగ్‌లోకి ఎలుకలు దూరి ద్వంసం చేస్తున్నాయి. ఇప్పటి వరకు భవనం అంతా నిర్మాణం పూర్తయి తుది దశకు చేరుకుంది. మిగతా ఫ్లోరింగ్‌తో పాటు కుర్చీలు వేయడం థియేటర్ నిర్మాణం లాంటి పనులు మిగిలిపోయాయి. పాకాల ఆడిటోరియం నిర్మిస్తే అధికారిక అనాధికారిక వేడుకలకు ఎంతో ఉపయోగపడుతుందని పట్టణ ప్రజలు ఆశిస్తే ఆ ఆశ నిరాశగానే మిగిలిపోయింది. ఈ భవనం కనుక పూర్తి అయితే అనేక సమావేశాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలకు వేధికగా ఉపయోగపడేది. అలాంటిది కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల పనులన్ని ఎక్కడ వేసిన గొంగడిలాగానే దర్శనమిస్తున్నాయి. కనీసం సంబంధిత అధికారులు కాంట్రాక్టర్‌ను పనులు చేయించలేని పరిస్థితిలో ఉన్నారు. అనూహ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో భవిష్యత్‌లో చేసిన పనులకు బిల్లులు వస్తాయో లేదో అనే అనుమానంతో కాంట్రాక్టర్ ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా ఆడిటోరియం పనులు పూర్తయ్యేలా అధికారులు చొరవ తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. ఇదిలా ఉండగా ప్రస్తుత ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆడిటోరియంను పరిశీలించి పనులు పూర్తి అయ్యేలా చూడాలని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు. కాగా ఆడిటోరియం నిర్మాణం మెటీరియల్ రక్షణ కోసం కాపలా పెట్టిన వ్యక్తికి కూడా కాంట్రాక్టర్ నెలల తరబడి వేతనం ఇవ్వక పోవడంతో కాపల దారుడు తనకు నాలుగు నెలల నుంచి ఒక రూపాయి కూడా వేతనం ఇవ్వలేదని వాపోయారు. పనులు సకాలంలో చేయాల్సిన కాంట్రాక్టర్ ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



## నర్సంపేట వార్త

నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## మహేశ్వర చెక్‌పోస్టును సందర్శించిన సిపి

నర్సంపేట, మార్చి 19, ప్రభాతవార్త



ఎన్నికల తేదిలను ఎన్నికల కమీషన్ ప్రకటించడంతో వరంగల్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఎన్నికల నిబంధనల అమలులో భాగంగా వరంగల్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో చెక్‌పోస్టు ఏర్పాటుకు పోలీసులు సిద్దమయ్యారు. ఇందులో భాగంగా నర్సంపేట పోలీస్టేషన్ పరిధిలోని మహేశ్వరం వద్ద పోలీసులు ఏర్పాటు చేసిన పోలీస్ చెక్‌పోస్టును పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్‌ఝా సందర్శించారు. ఈ సందర్భంగా చెక్‌పోస్టు ఏర్పాట్లతో పాటు, తనిఖీలు నిర్వహించాల్సిన తీరును పోలీస్ కమీషనర్ సంబంధిత పోలీస్ అధికారులను పోలీస్ కమీషనర్ అడిగి తెలుసుకున్నారు.

## అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తిని అరెస్టు చేసిన పోలీసులు

నెక్కొండ, మార్చి 19, ప్రభాతవార్త




బహిరంగ ప్రదేశంలో ఐస్‌క్రిమ్ అమ్మే ఓ వ్యక్తి తన ఐస్‌క్రీమ్ డబ్బాలో మూత్ర విసర్జన చేసి అసభ్యరంగా ప్రవర్తించడంతో అతనిని గురించి కేసు నమోదు చేసి అరెస్టు చేసిన సంఘటన నెక్కొండ మండల కేంద్రంలో నెలకొంది. మంగళవారం స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో సోమవారం రాత్రి ఐస్‌క్రీమ్ అమ్మే కాలురంకుర్బియాసన్నాఫ్‌హజరేలాల్ అనే రాజస్థాన్ వ్యక్తి తాను అమ్మే ఐస్ క్రీమ్ డబ్బాలో మూత్ర విసర్జన చేసి అసభ్యకరంగా ప్రవర్తించిన వీడియో సోషల్‌మీడియాలో చెక్కర్లు కొట్టడంతో ఫుడ్ ఇన్స్పెక్టర్ అతను అమ్మే ఐస్‌క్రీమ్ డబ్బానుండి శాంపిల్ కలెక్ట్ చేసి అతనిని అరెస్టు చేసి చట్టపరంగా కేసు నమోదు చేసినట్లు సిఐ చంద్రమో హన్ తెలిపారు. వారి వెంట నెక్కొండ ఎస్ఐ మహేందర్ సిబ్బంది ఉన్నారు.

## గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాలి

దుగ్గొండి, మార్చి 19, ప్రభాతవార్త

గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకుంటే జన్మనిచ్చే శిశువులు ఆరోగ్యవంతంగా జన్మిస్తారని అంగన్‌వాడి సూపర్‌వైజర్ జయ రాణి అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం చిరు ధాన్యాలపై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో అంగన్‌వాడి కేంద్రాలను భలోపేతం చేసేవిధంగా ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. బాలింతలు గర్భిణీ స్త్రీలకు చిరు ధాన్యాలపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడి కేంద్రాలకు చిన్న పిల్లలను పాఠశాలకు వచ్చే విధంగా చేయాలన్నారు. చిన్నపిల్లలు పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు శ్రీదేవి, భాగ్యలక్ష్మి, చంద్రకళ, ఆశా కార్యకర్త, సునిత తదితరులు పాల్గొన్నారు.



## మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

దుగ్గొండి, మార్చి 19, ప్రభాతవార్త




మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ప్రకృతి పర్యావరణ సంస్థ సీఈవో మూగ జయశ్రీ అన్నారు. మండలంలోని గిర్నిబావిలో మంగళవారం మత్స్యసహకార సంస్థ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మత్స్యకారుల అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నారన్నారు. సహకార సంఘాల పాలకవర్గం సభ్యులకు సంఘం పనితీరు వాటి నిర్వాహణపై అవగాహన కల్పించారు. మత్స్యకార్మిక సంఘాలను భలోపేతం చేయాలన్నారు. ప్రభుత్వం రాయితీలు వ్యవసాయ చేపల ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం నాణ్యమైన విత్తనాలు ఎరువుల చేపల నిల్వలకు ప్రత్యేక సీలీకరణ కేంద్రాల వంటి సదుపాయాలు కల్పించబడుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార సంఘాల ప్రాజెక్టు ఇంచార్జి పీ. వినోద్‌కుమార్, మత్స్యకార డైరెక్టర్ పాల్గొన్నారు.

## ఘనంగా పోషక పక్వాడ్ వేడుకలు

చెన్నారావుపేట, మార్చి 19, ప్రభాతవార్త

మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో పోషక పక్వాడ వేడుకలు మంగళవారం జరిగాయి. అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడీ టీచర్లు పీ.విజయలక్ష్మి, ఉడుగుల రజిత ఆధ్వర్యంలో పోషక పక్వాడ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు, చిన్నపిల్లలకు ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని అవగాహన కల్పించారు. ఇంటిలో అనుకూలంగా అందుబాటులో ఉండే చిరుధాన్యాలను ఆకుకూరలను కూరగాయలను ప్రదర్శన నిర్వహించారు. వాటి ద్వారా చ్చే పోషక విలువల గురించి వివరించారు. మూడు సంవత్సరాల నుంచి ఐదు సంవత్సరాల పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఆయాలు, ఏ.నీలమ్మ, ఆర్.కట్టమ్మ, ఎం.శారద, ఆశా వర్కర్లు, మాడుగుల లత, ఆయోషా, దొమ్మటి రాజమణి, తల్లులు, గర్భిణీ స్త్రీలు, చల్ల పద్మ, అంజు, ప్రవళిక, కావటి అరుణ, రమ్య, తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

## వైభవంగా పునీత బోజప్ప మహోత్సవం వేడుకలు

చెన్నారావుపేట, మార్చి 19,ప్రభాతవార్త



మండలంలోని బోజిపేట గ్రామంలో పునీత బోజప్పా మహోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొని వారందరికి శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక నాయకులు నాగోతు ఆరోగ్యం అలాగే క్రైస్తవ పెద్దలు, కులస్తుల సంక్షమలో కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణి చేశారు. ఈ సంరద్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరు సు:ఖ సంతోషాలతో ఉండాలని ఆ యేసు యొక్క ఆశీస్సులు నిండుగా ఉండి ప్రజలందరు బాగుండాలని ఆ దేవున్ని కోరుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్, నియోజకవర్గ ఇంచార్జి తక్కళ్లపెల్లి రవీందర్‌రావు, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌లు సిద్దెన రమేష్, తప్పెట రమేష్, జిల్లా కార్యదర్శి వెంకటరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యాకయ్యగౌడ్, మండల ఉపాధ్యక్షులు రమేష్‌యాదవ్, కిసాన్‌సెల్ అధ్యక్షుడు సంపత్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

నర్సంపేట, మార్చి 19, ప్రభాతవార్త

మండలంలోని గుంటూరుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేజెండ్ల రామారావు మృతిచెందగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మృతదేహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



జయశంకర్ వార్త

# శానిటేషన్ నీటిసరఫరాపై ప్రత్యేక దృష్టి సారించండి

**- బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాఖడే**

*వరంగల్ కార్పోరేషన్, మార్చి 19 ప్రభాతవార్త :*

శానిటేషన్ నీటిసరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాఖడే అధికారులను ఆదేశించారు. మంగళవారం వరంగల్‌లోని పోతన ట్రాన్స్ఫర్ స్టేషన్‌తోపాటు వరంగల్ నగర పరిధిలోని పలు ప్రాంతాలలో నీటిసరఫరా సానిటేషన్ స్థితిగతులను కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈసందర్భంగా పోతన ట్రాన్స్ఫర్ స్టేషన్‌ను పరిశీలించిన కమిషనర్ చెత్త తరలింపు విధానాన్ని, ప్లాంటు సామర్థ్యం, పనిచేసే విధానాన్ని ముఖ్య ఆరోగ్యాధికారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వరంగల్ బ్యాంక్ కాలనీ ప్రాంతంలో పర్యటించి స్థానికులను నీటిసరఫరా తీరును అడిగి తెలుసుకుంటూ ప్రతీరోజు ఎంతసేపు నీరు సరఫరా అవుతుంది. నీటి సరఫరా తీరును అధికారులు పర్యవేక్షిస్తున్నారా.. నీటి పన్నులు చెల్లించారా అని క్షేత్రస్థాయి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రాంత పరిధిలని ఈఎస్ఎల్ఆర్‌కు ఎన్ని నల్లా కనెక్షన్లు ఉన్నాయని, ఏఈని అడుగగా సుమారు 3వేలు ఉన్నాయని తెలుపగా, సానిటేషన్ పర్యవేక్షణలో భాగంగా ఇదే ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య సిబ్బందితో మాట్లాడిన కమిషనర్ ఉదయం ఎన్నిగంటలకు విధులకు హాజరవుతారని అడిగి తెలుసుకున్నారు. అనంతరం దేశాయిపేట గొల్లవాడలో పర్యటించి నీటి సరఫరా తీరును స్థానికులను అడిగి తెలుసుకుని నీటి వృధాను అరికట్టాలని, అవసరాల మేరకు నీటిని వినియోగించుకోవాలని ఆన్ ఆఫ్‌సిస్టం ఏర్పాటు చేసుకోవాలని, లైన్‌మెన్లు ఎప్పటికప్పుడు లీకేజీలను అరికట్టేలా చూడాలని ఈసందర్భంగా కమిషనర్ అన్నారు. కమిషనర్ వెంట ఎస్ఈ ప్రవీణ్‌చంద్ర సీఎంహెచ్ఓ డా. రాజేష్, ఈఈ శ్రీనివాస్, సానిటరి సూపర్‌వైజర్ సాంబయ్య, డీఈలు సారంగం రంగారావు, కృష్ణమూర్తి రవీందర్, ఏఈలు సౌజన్య సతీష్, సానిటరీ ఇన్‌స్పెక్టర్లు శ్యామ్‌రాజ్ ధరమ్‌సింగ్, ఎల్లాస్వామి తదితరులు పాల్గొన్నారు.



## మనోహరంగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారి కళ్యాణం మనోహరంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేద మంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసిఁది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## న్యాక్ ఆన్‌లైన్ సమావేశంలో కేయూ వీసీ

*ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 19 ప్రభాతవార్త :*



బెంగళూరు, నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రెడిషన్ కౌన్సిల్ (న్యాక్) నిర్వహించిన ఆన్‌లైన్ సమావేశంలో విశ్వవిద్యాలయ కమిటీ హాల్‌నుంచి కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ పాల్గొన్నారు. జాతీయ విద్యావిధానంలో భాగంగా అంతర్జాతీయ స్థాయి ప్రమాణాల కోసం ఈ సమావేశంలో న్యాక్ ఉన్నతాధికారులు దేశంలోని వివిధ విశ్వవిద్యాలయాల వైస్‌ఛాన్సలర్లు, జాతీయ సంస్థల డైరెక్టర్లు, అటానమస్ కళాశాలల ప్రిన్సిపాల్‌లు 800మందికి పైగా పాల్గొన్నారు. రాబోయే రోజుల్లో న్యాక్ అక్రెడిషన్ విధానం, ప్రస్తుతం ఉన్న విధానంలో చేపడుతున్న విధానపరమైన నిర్ణయాలు అక్రెడిషన్ పొందిన విద్యాసంస్థలకు వచ్చే ప్రయోజనాలతోపాటు విద్యార్థులకు కల్పించాల్సిన సమాజానికి అవసరమైన విద్యాసంస్థల స్వయం సమృద్ధికోసం చేయాల్సిన బాధ్యతలు చర్చించినట్లు డిజిటలీకరణ, అకాడమిక్ క్రెడిట్‌లు, ఫిర్యాదు పరిష్కార యంత్రాంగం, అభిప్రాయ సేకరణ, విద్యాసంస్థలలో ఉన్న ఇంటర్నల్ క్వాలిటీ అస్యూరెన్స్ సెల్ పనితీరు, దీనికొరకు నిర్ణయించిన బెంచ్ మార్క్, అప్‌గ్రేడ్ కావడానికి దృష్టి పెట్టాల్సిన అంశాలు చర్చించినట్లు తెలిపారు. యూనివర్సి వీసీతోపాటు రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి, నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ సంచాలకులు ఆచార్య పి.కృష్ణమూర్తి, విశ్వవిద్యాలయ ఇంటర్నల్ క్వాలిటీ అస్యూరెన్స్ సంచాలకులు ఆచార్య ఎస్.నరసింహాచారి, విశ్రాంత ఆచార్యులు పూర్వపు ఇంటర్నల్ క్వాలిటీ అస్యూరెన్స్ సెల్ సంచాలకులు ఆచార్య ఎన్.గోపికృష్ణ పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యకు భారీ విరాళం

*భద్రాచలం కల్చరల్,ప్రభాతవార్త:*

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో గోశాల వద్ద గల కౌంటెనర్‌కు గాను రూ.5లక్షల విరాళాన్ని దాతలు సమర్పించారు. వివరాలోకి వెళ్లగా పసుమర్తి రామారావు జ్ఞాపకార్థం భార్య లక్ష్మీకుమారి, పెద్ద కుమారుడు దిలీప్ శ్రీలక్ష్మి దంపతులు, చిన్న కుమారుడు బాలాజీ పరన్య దంపతులు ఈ విరాళాన్ని దేవస్థాన కార్యనిర్వహణ అధికారి ఎల్.రమాదేవికు మంగళవాఆరం సమర్పించారు. ఈ సందర్భంగా అర్చక స్వాములు శ్రీ స్వామివారి అంతరాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహింపజేసి శ్రీ స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.



## పెండింగ్ కేసులు సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలి

**- సింగరేణి డైరెక్టర్ (పా, ఆపరేషన్స్) ఎన్‌వీకే శ్రీనివాస్**

**కొత్తగూడెం, మార్చి 19 – ప్రభాతవార్త:**



సింగరేణి సంస్థ వ్యాప్తంగా వివిధ విషయాలకు సంబంధించిన కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని డైరెక్టర్ (పా, ఆపరేషన్స్) ఎన్‌కేవీ శ్రీనివాస్ అన్నారు. సింగరేణి సంస్థలోని జీఎం (పర్సనల్)లు, అన్ని ఏరియాల పర్సనల్, లా డిపార్ట్‌మెంట్ అధికారులతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి పలు సూచనలు చేశారు. హెడ్డాఫీస్ నుంచి నిర్వహించిన సమీక్షా సమావేశంలో జీఎంలు బసవయ్య, హనుమంతరావు, కవితా నాయుడు, రాంకుమార్‌లతో కలిసి మాట్లాడారు. కంపెనీ వ్యాప్తంగా వివిధ విషయాలకు సంబంధించిన కేసులు పరిష్కారం త్వరితగతిన చేపట్టాలన్నారు. తదుపరి వివిధ ఏరియాల్లో పెండింగ్ కేసుల వివరాలు పైన ఆరా తీసి వారందరికీ కూడా సలహాలు, సూచనలు చేశారు. ఈ సమీక్షలో అధికారులు అజయ్‌కుమార్, నారాయణరావు, వైపీఎల్‌వరప్రసాదరావు, డీజీఎం ఐటీ హరిశంకర్, డీజీఎం లా ప్రదీప్, పర్సనల్ మేనేజర్ సీవీఎస్ మూర్తి, రాజ గోపాల్, డీవైపీఎంలు తిరుపతి, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వైభవంగా పర్ణశాలలో స్వామి వారి మాస కళ్యాణం

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండలం లోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో శ్రీసీతారా మచంద్రస్వామి వారి పునర్వసు కళ్యాణం మంగళవారం వైభవంగా జరిగింది. ప్రతి నెల స్వామి వారి జన్మనక్షత్రమైన పునర్వసు నక్షత్రం రోజున మాసకళ్యాణం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ సందర్భంగా దేవాలయ ప్రాంగణంలోని మండపం వద్ద స్వామి వారికి విశ్వక్సేన, పుణ్యాహవాచనం, యోత్రధారణ, రక్షాబంధనం, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మాంగళాష్టకాలు, మధు పర్కములు, జీలకర్ర బెల్లం సమర్పణ, మాంగళ్యపూ, మాంగళ్యధారణ, మంత్రపుష్పం, తదితర కళ్యాణ క్రతువులను వేదపండితులు శాస్త్రయుక్తంగా నిర్వహించారు. పర్ణశాలకు వచ్చిన భక్తులతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు స్వామి కళ్యాణాన్ని తిలకించారు. జై శ్రీరాం, జైజై శ్రీరాం అనే నినాదాలతో కళ్యాణమండపం మారుమ్రోగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ముఖ్యఅర్చకుడు కిరణ్‌కుమార్‌ఆచార్యులు, వెంకటం ాణాచార్యుల, ఆలయ ఇంచార్జ్ ప్రసాద్, సిబ్బంది అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## కోల్ ఇండియా పోటీల్లో విజయపతాకం ఎగురవేయాలి

**-మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎం వి.కృష్ణయ్య**

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 19 ః**

కోల్ ఇండియా స్థాయి పోటీల్లో సింగరేణి విజయ పతాకం ఎగురవేయాలని సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎం వి.కృష్ణయ్య అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు ఏరియా పీవీ కాలనీ భద్రాద్రి స్టేడియం నందు అన్ని ఏరియాల సింగరేణి ఉద్యోగ క్రీడాకారుల కబడ్డీ శిక్షణ శిబిరం ప్రారంభించి మాట్లాడారు. క్రీడలు మానసి ఉల్లాసాన్ని శారీరక దృఢత్వాన్ని కలిగిస్తాయన్నారు. సింగరేణి సంస్థ యాజమాన్యం క్రీడాకారులను ఎంతగానో ప్రోత్సహిస్తుందని అన్నారు. ఈ నెల 29 నుండి 31 వరకు ఎస్‌సీఎల్ సింగరోలిలో కోల్ ఇండియా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఈ పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ నాయకులు రాంనర్సయ్య, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ జాన్‌వెస్లీ, కబడ్డీ శిక్షకులు మురుగన్, స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ ఆర్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జూకంటి శశిధర్ రాజు సస్పెన్షన్ రద్దు చేయాలి

**-మణుగూరు ఏరియా సీఎంవోఏ**

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 19 ః**

మందమర్రి ఏరి యాలో దురదృ ష్టవశాత్తు జరిగిన ప్రమా దానికి బాధ్యులుగా ఎస్‌ఈ(ఈఅండ్ఎం) స్పోర్ట్స్ ఇంజినీర్ జూకంటి శశిధర్ రాజు సస్పెన్షన్ వెంటనే రద్దు చేయాలని కోరుతూ మణుగూరు ఏరియా సీఎంవోఏ ఆధ్వర్యంలో మంగళవారం ఏరియా ఎస్వోటూ జీఎం వి.కృష్ణయ్యను కలిసి వినతి పత్రం అందజేశారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి స్థాయి ఎంక్వైరీ నివేదిక రాకముందే ఒక అధికారిని సస్పెండ్ చేయడం వల్ల ఇతర అధికారుల్లో ఆత్మస్థైర్యం దెబ్బతింటుందని సీఎంవోఏ ప్రెసిడెంట్ టి.లక్ష్మీపతిగౌడ్ అన్నారు. ఎంక్వైరీ చేసిన తర్వాతనే బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. తక్షణమే శశిధర్‌రాజు సస్పెన్షన్ రద్దు చేయాలని సీఎంవోఏ తరుపున కోరుతున్నట్లు ఆయన తెలిపారు.

# తాగునీరు అందేలా చూడాలి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,మార్చి19,(ప్రభాతవార్త)

ముస్సిపాలిటి పరిధిలోని మంగల్ కాలనీవాసులు తమకు కలుషితమైన నీరు వస్తుందని స్వచ్ఛమైన త్రాగునీరు అందేలా చూడాలని స్థానిక నీటి బావి వద్ద మంగళవారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంగల్ కాలనీలో మిషన్ భగీరథ ద్వారా నీరు వారంలో ఒకసారి కొద్దిమొత్తంలో అందుతున్నాయని గతంలో కాలనీ వాసులకు మంచినీటికై త్రవ్విన బావి నీరు అపరిశుభ్రంగా ఉన్నాయని, బావి పక్కనే స్మశానవాటిక ఉందని దాంతో ఆ ప్రాంతంలో కొందరు ఆ నీటిలో నిమ్మకాయలు, కొబ్బరికాయలు, చెత్త వేయడం వలన కాలనీలో నీరు త్రాగిన వారు అనారోగ్యంతో బాధపడుతున్నారన్నారు. తక్షణమే జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి తక్షణమే బావి నీటిని శుభ్రపరిచి ఎండాకాలంలో కాలనీ వాసులకి నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు రేష్మ, సుజాత, కవిత, అశ్విని, శ్రవంతి, స్వాతి, సరోజ, అరుణ, అచ్చి, ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.



# మెపా రాష్ట్ర అధ్యక్షుడికి ఘన సన్మానం

చెన్నారావుపేట, మార్చి 19, (ప్రభాతవార్త



మెపా రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్‌ను ఆ సంఘ బాధ్యులు మంగళవారం ఘనంగా సన్మానించారు. వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన పులి దేవేందర్ ఇటీవలే అధ్యక్షుడిగా ఎన్నికైన విషయం తెలిసిందే. ఈ మేరకు హైదరాబాద్‌లోని తెలంగాణ సరస్వతి పరిషత్ ఆడిటోరియంలో ముదిరాజ్‌జాక్ అధ్యక్షులు పోలకం లక్ష్మీనారాయణ, ముదిరాజ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పులి దేవేందర్, ముదిరాజ్ సన్మానించి ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ముదిరాజ్ జాతి అభివృద్ధి కోసం కేటాయిస్తున్న సమయం చాలా పొప్పదని ఆయన అడుగు జాడల్లో ముదిరాజ్ యువత ముందుకు రావాలని ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని అటు ఉపాధ్యాయ వృత్తి, ఇటు సమాజ సేవ చేస్తున్న దేవేందర్ సమాజ సేవకుడిగా రాణించడం గొప్ప అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ జాక్ రాష్ట్ర అధ్యక్షులు పొల్కం లక్ష్మీనారాయణముదిరాజ్, లింగాల పుష్పలత, నీరజ, ముదిరాజ్, వీణాముదిరాజ్, ఈటెల జమున, మాధవిలత, మాజీ మంత్రి పుష్పలత, గోనెల సమ్మయ్య, దారం యువరాజ్, మేపా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డా.జగన్‌మోహన్, ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి బొట్లపల్లి సంజీవన్, ముదిరాజ్, సదానందం, మహేందర్‌లతో పాటు వివిధ జిల్లాల జాక్ నాయకులు పాల్గొన్నారు.

# సబ్‌సెంటర్‌లో తనిఖీలు

మహబూబాబాద్,మార్చి19,(ప్రభాతవార్త

ముస్సిపాలిటి పరిధిలోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నాన్ కమ్యూనికేబుల్ డిసిజెస్‌లో మంగళవారం భాగంగా తనిఖీ చేశారు. అదేవిధంగా ఆరోగ్యకేంద్రం పరిధిలోని గుమ్మునూరు, అంబేద్కర్‌నగర్, బెస్తబజార్, కృష్ణకాలనీ, ఇంద్రానగర్ సబ్‌సెంటర్‌లను సందర్శించి రికార్డులను తనిఖీ చేసి పలుసూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలలో బిపి, షుగర్, క్యాన్సర్ వ్యాధుల పట్ల అవగాహన కల్పిస్తూ ప్రతి కుటుంబాన్ని సందర్శించి వారికి ఉచితంగా మందులు అందజేయాలన్నారు. వారిని ప్రతి నెలా కలుస్తూ వైద్య పరీక్షలు చేస్తూ ఫాలోప్ చేస్తూ సరైన వైద్యం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ప్రాథమిక వైద్య అధికారి డాక్టర్ విజయకుమార్, డాక్టర్ కిరణ్మయి, డాక్టర్ రమ్య, పబ్లిక్ హెల్త్ నర్స్ వసంతరాణి, ఆరోగ్య విస్తరణ అధికారి ఒబిలిశెట్టి రామకృష్ణ, సూపర్‌వైజర్లు రత్నకుమారి, పుష్పలీల, ఎంఎల్‌హెచ్ దీపిక, నితిన్, సిస్టర్లు విజయకుమారి, సుమలత, పద్మావతి, బబిత, లలిత, ఆశాలు రజిని, నాగలక్ష్మి, సరిత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# కంకర రోడ్డుతో ప్రయాణికుల కష్టాలు

చెన్నారావుపేట, మార్చి 19, (ప్రభాతవార్త



కంకర రోడ్డు మూలంగా స్థానికులు ఇబ్బంది పడుతున్న దుస్థితి మండలంలోని బోజర్య గ్రామంలో నెలకొంది. కాగా బోజర్య నుండి జగ్గతండా వరకు గతంలో ఉన్న మట్టిరోడ్డుపైనే తండావాసులు రైతులు వెళ్లివస్తుంటారు. అలాంటిది తండాకు బీటీ రోడ్డు మంజూరి అయిందని గత ప్రభుత్వం హడావుడిగా చెప్పడంతో స్థానికులు సంతోషించారు. ఎన్నికల కోడ్ సమీపిస్తున్న నేపథ్యంలో ఉన్న ఫలంగా మట్టిని తవ్వి కంకర పోశారని స్థానికులు పేర్కొన్నారు. కంకర పోసిన కాంట్రాక్టర్ ఓ నిర్వాహకులు పత్తా లేకుండా పోయారంటున్నారు.

-స్థానికుల ఇబ్బందులు....

కాగా ఈ దారి గుండానే నిత్యం రైతులు అధిక సంఖ్యలో పంట పొలాలకు వెళ్లివస్తుంటారు. దారి పొడుగున తేలి ఉన్న కంకరతో ప్రయాణం నరకకూపంగా మారిందంటున్నారు. కంకర పోసి వదిలేసిన కాంట్రాక్టర్ మిగతా బీటీ రోడ్డు పనులు చేయక అసంపూర్తిగానే ఉన్నాయన్నారు. రాత్రి పూల అత్యవసర వేళల్లో వెళ్లాలంటే అడుగడుగున అష్టకష్టాలు పడుతున్నామన్నారు. నెలలు గడుస్తున్నా కంకర రోడ్డు నరకకూపంగా మారిందంటున్నారు. స్థానికులు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఇప్పటికైన సంబంధిత అధికారులు, నిర్వాహకులు స్పందించి రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలని వారు వేడుకుంటున్నారు.

# మల్లు స్వరాజ్యంకు సీపీయం ఘననివాళి

భద్రాచలంటౌన్, (ప్రభాతవార్త :



ప్రజా వర్గ పోరాటాలను ముందుకు తీసుకుపోవడమే అమరజీవి కామ్రేడ్ మల్లు స్వరాజ్యంకు మనం ఇచ్చే ఘననివాళి అని సీపీయం రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు మహిళా ఉద్యమ నేత కామ్రేడ్ మల్లు స్వరాజ్యం రెండవ వర్ధంతి కార్యక్రమాన్ని సీపీయం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన స్థానిక చంద్రరావు భవన్ నందు జరిగింది. ముందుగా మల్లు స్వరాజ్యం చిత్రపటానికి మచ్చ వెంకటేశ్వర్లు పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బి.నర్సారెడ్డి, కే.బ్రహ్మచారి, పార్టీ సీనియర్ నాయకులు జీ.ఎస్.శంకరరావు, పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై.వెంకటరామారావు, నాదెళ్ళ లీలావతి, పట్టణ కమిటీ సభ్యులు, ఎన్.నాగరాజు, శాఖ కార్యదర్శి జీ.నాగలక్ష్మి, మురళీకృష్ణ, ముత్తయ్య, రాయల రాములు, తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల

# 22న మండల సర్వసభ్య సమావేశం

గార్ల, మార్చి19 (ప్రభాతవార్త):

ఈనెల 22న ఉదయం11గం.లకు మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎంపిపి బట్టు నాగరాజు అధ్యక్షతన మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించబడునని ఎంపిడిఓ ఎం. మంగమ్మ ఒక పత్రికా ప్రకటనలో పెర్కొన్నారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు తమశాఖల ప్రగతి నివేదికలను కంప్యూటరీకరించి వాటి ప్రతులను ఎంపిడిఓ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున తీర్మాణాల చేయబడవని పెర్కొన్నారు. మండల వివిధ శాఖల అధికారులు తమశాఖల ప్రగతి నివేదికలతో, ప్రజాప్రతినిధులు అందరు విధిగా ఇట్టి సమావేశానికి సకాలంలో హాజరుకావాలని కోరారు.

# గౌడ కార్పోరేషన్ ఏర్పాటు చేయండి

గార్ల, మార్చి19 (ప్రభాతవార్త):



గౌడ కులస్తులకు కార్పోరేషన్ ఏర్పాటు చేసి కులస్తులు ఆర్థికంగా బలోపేతానికి ప్రభుత్వం కృషి చేయాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తోడేటి శ్రీనివాస్‌గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం బిసి కులాలను విస్మరించిందని గత అసెంబ్లి ఎన్నికల సమయంలో అన్ని ప్రాంతాలలో పూర్తిగా వ్యతిరేకించి ఓటమిని చవిచూపించి కాంగ్రేస్ పార్టి భారిమెజార్టితో గెలుపుకు గౌడకులస్తులు ఎంతో కృషిచేశామని అన్నారు. గత ప్రభుత్వం లాగా కాకుండా ప్రస్తుత కాంగ్రేస్ ప్రభుత్వం గౌడకులస్తులను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే గౌడకార్పోరేషన్ ఏర్పాటు చేసి 5వేలకోట్ల రూపాయల నిధులను కెటాయించి అభివృద్దికి తోడ్పాటు అందించాలని ఆయన కోరారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన రూరల్ సిఐ సర్వయ్య

కురవి,మార్చి19,(ప్రభాతవార్త)



పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన సందర్భంగా మంగళవారం మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను రూరల్ సిఐ సర్వయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు త్వరలో జరుగబోయేపార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మౌళిక సదుపాయాలను పరిశీలించినట్లు తెలిపారు. ప్రజలు తమ ఓటుహక్కును ప్రశాంతమైన వాతావరణంలో వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎన్నికల నేపథ్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పకడ్బందీగా అమలు జరుగుతుందన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆయన వెంట ఎస్సై గోపి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# సంకా బద్రినారాయణ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ

మహబూబాబాద్,మార్చి19,(ప్రభాతవార్త)

గత రెండు రోజుల క్రితం పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు సంకా బద్రినారాయణ తండ్రి సంకా సత్యనారాయణ గుండెపోటుతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్‌రావు మంగళవారం వారి స్వగృహానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సంకా బద్రినారాయణ కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట వైస్ ఎంపిపి ఎల్లి మల్లయ్య, నాయకులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

# చట్ట సభల్లో బిసి వాటకోసం.. నా లక్ష్యం

## తెలంగాణ బిసి సంక్షేమసంఘం రాష్ట్రప్రధాన కార్యదర్శి గిరిగాని బిక్షపతి 4వందల కిలోమీటర్ల పాదయాత్ర నేటితో పూర్తి

నెల్లికుదురు, మార్చి 19, (ప్రభాతవార్త)



జనాభ ప్రతిపాధికన అధిక సంఖ్యలో ఉన్న బిసి కులాలకు రాజకీయంగా,విద్యా,ఉద్యోగ ఇలా ప్రతి రిజర్వేషన్ పరంగా బిసిలకు సముచిత న్యాయం జరుగడం లేదని,చట్ట సభల్లో బిసిలకు తగిన వాటకోసం తాను ఏకైక లక్ష్యంతో ముందుకుపోతున్న 4వందల కిలోమీటర్ల మొదటి విడుత పాదయాత్ర నేటితో ముగిస్తుందని మండలంలోని మునిగలవీడు గ్రామానికి చెందిన తెలంగాణ బిసి సంక్షేమసంఘం రాష్ట్రప్రధాన కార్యదర్శి గిరిగాని బిక్షపతి అన్నారు.మంగళవారం 'ప్రభాత'వార్త'తో ప్రత్యేకంగా ఆయన మాట ్లాడుతూ..... చట్టల సభల్లో బిసి వాటకోసం తాను నూతన సంవ త్సరం జనవరి 1,2024న జడ్చర్ల నియోజకవర్గంలోని పండుగ సాయి ్నన్న స్వగ్రామం మీర్జాన్‌పల్లి నుం డి చేపట్టిన పాదయాత్ర నేడు మార్చి 20న బిసి బిడ్డ,బహుజన వీరుడు సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్ జన్మస్థలం ఖిల్లా షాపూర్ వరకు చేరుకుంటుందని ఇక్కడే తాను చేపట్టిన తొలి విడుత పాదయాత్రను ముగించడం నా అదృష్టంగా భావిస్తున్నానన్నారు.



పాదయాత్ర సాగినన్నీ రోజులు మండే ఎండలో,ఒంటి మీద అంగి లేకుండా కేవలం ఓ దోతిమీద ప్రారంభించిన పాదయాత్రలో తన పాదాలకు ఎన్ని బొబ్బలు వచ్చినా..భగభగ మండే మండ ఎండలో తన శరీరం మీద ఎండ పొక్కులు పొడిచినా లెక్క చేయ్ుకుండా బిసిలైన తన సమజ ఒకోసం,రేపటితరం బిడ్డల బతుకుల కోసం ఏకైక మార్గంగా బావించిన తాను ఈ మార్గంను ఎన్నుకున్నట్లు తెలు పుతుం్నారు.4వందల కిల ోమీటర్లపాదయాత్రను పూర్తి చేసుకోవడం పట్ల తాను సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.బిసిల కోసం,చట్ట సభల్లో బిసిల వాటకోసం మండలంలోని మునిగలవీడు గ్రామానికి చెందిన గిరిగాని బిక్షపతిని పలువురు బిసి నాయకులు,ప్రజలు అభినందిస్తున్నారు.

# పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలి

పెద్దవంగర,మార్చి19,(ప్రభాతవార్త)

గర్భిణీలు, బాలింతలు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవాలని సిడిపివో హైమావతి అన్నారు. మంగళవారం మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామంలో పోషక ఆహారంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోషక ఆహారం తీసుకోవడం వలన గర్భిణి స్త్రీలకు రోగ నిరోదక శక్తి పెరుగుతుందన్నారు. అంతేగాకుండా తల్లిపాలు పిల్లలకు ఎంతో శ్రేష్టకరం అన్నారు. బాలింతలు తల్లిపాలు మాత్రమే పిల్లలకు అందించాలని అందించనట్లైతే పిల్లలకు వచ్చే రోగాలపై అవగాహన కల్పించారు. ప్రభుత్వం అంగన్వాడి సెంటర్ల ద్వారా అందిస్తున్న పౌష్టిక ఆహారాన్ని అర్హులందరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్‌సెంటర్ డాక్టర్ రాజ్‌కుమార్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కవితరెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి మురళి, అశోక్, అంగన్వాడి టీచర్లు సుకన్య, స్వరూప, అరుణ, మంజుల, రేణుక, సునిత, అండాలు, సరళ, రూప్సీ, ఏఎన్‌ఎం, ఆశా కార్యకర్తలు, ఐకెపి సభ్యులు, అంగన్వాడి ఆయాలు తదితరులు పాల్గొన్నారు.



# పౌష్టిక ఆహారంతో ఎంతో మేలు

చిన్నగూడూరు,మార్చి19,(ప్రభాతవార్త)



పౌష్టిక ఆహారంతోనే ఆరోగ్యంగా ఉండవచ్చని అంగన్వాడి సూపర్‌వైజర్ కవిత అన్నారు. మంగళవారం మండలంలోని ఉగ్గంపల్లి అంగన్వాడి సెంటర్‌లో పోషన పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలింతలు, గర్భిణీ స్త్రీలు, చిన్నారులు రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి సెంటర్ల ద్వారా అందించే పోషక పదార్థాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా పరిశుభ్రత పాటించాలని తద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో శివమ్మ, పద్మ, కళావతి, లలిత, జ్యోతి, విజయ తదితరులు పాల్గొన్నారు.

# తుర్కపల్లి మండల నూతన బీజేపీ అధ్యక్షుని సన్మానించిన నాయకులు

తుర్కపల్లి (ప్రభాతవార్త):

తుర్కపల్లి మండలం బీజేపీ నూతన అధ్యక్షుడు బానోత శత్రు నాయక్‌ను తుర్కపల్లి మండల నాయకులు మంగళవారం సన్మానించారు. ఈ కార్య క్రమం లో అడ్వకేట్ పడాల శ్రీనివాస్, జక్కుల వెంకటేష్ యాదవ్, కానుగంటి భాస్కర్ యాదవ్, బూత్ అధ్యక్షుడు తాట కొండ నరసింహులు,నరేందర్ నాయక్, రాము నాయక్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# భూసార పరీక్షలు అందరి బాధ్యత

యాదగిరిగుట్ట, (ప్రభాతవార్త) :

యాదగిరిగుట్ట మండలం చొల్లేరు గ్రామంలో అజీవా రైతు ఉత్పత్తిదారుల మహిళా సంఘ సభ్యులకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త ప్రొఫెసర్ మధుబాబు, వారి బృందం నాబార్డు తెలంగాణ వారు సౌజన్యంతో 10 రైతు ఉత్పత్తిదారుల సంఘాల్లోని 500 మంది రైతులకు మేలైన యాజమాన్య పద్ధతులు, భూసార పరీక్షల ఆవశ్యకత, భూసార సంరక్షణ, రైతు ఉత్పత్తిదారుల సంఘాలను మార్కెట్‌లో అనుసంధానం వంటి అనేక అంశాల్లో శిక్షణ ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా అజీవ రైతు ఉత్పత్తిదారుల సంఘానికి శిక్షణా కార్యక్రమంలో అనేక అంశాలపై శిక్షణ ఇచ్చారు. అంతే కాకుండా రైతు మహిళలకు భూసార పరీక్షలు చేయు విధానాన్ని యంత్రం ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ మధుబాబు, సంఘాల బలోపేతం, వ్యవసాయ మెలుకువలు, పెట్టుబడి తగ్గించి అధిక లాభాలు రావడానికి కావలసిన యాజమాన్య పద్ధతులు వివరించారు. ఈ సందర్భంగా కేవలం 40 నిమిషాల సమయంలోనే ప్రధాన పోషకాలతో పాటు 11 సూక్ష్మ ధాతువుల లభ్యతను పరీక్షించే భూసార యంత్రాన్ని నాబార్డు జిల్లా అభివృద్ధి అధికారి వినయ్ కుమార్ ఆవిష్కరించి ఆజీవా ఎఫ్‌పిఒకు అందజేశారు. ఈ సందర్భంగా వినయ్‌కుమార్ మాట్లాడుతూ.. సంఘాల అభివృద్ధికి నాబార్డ్ అనేక కేయక్రమాలు అమలు చేస్తుందని తెలియజేశారు. ఇందులో పాలవుత్పత్తి, పాల ఉత్పత్తుల తయారీకి కావలసిన కార్యక్రమాలు రూపొందించామన్నారు. ఈ కార్యక్రమంలో ఐఐఆర్ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ మంగళ్‌దీప్ టూటీ వివిధ వరి రకాలు, వాటి విశిషతలు, పంటల అధిక దిగుబడికి మెళుకువలు మొదలైన అంశాలను వివరించారు. కూరగాయల సాగులో మెళుకువలు, రకాలు, యాజమాన్య పద్ధతులపై డాక్టర్ చైతన్య వివరించారు. రైతు మహిళా సభ్యుల సందేహాలకు సమాధానమిచ్చారు. ఈ కార్యక్రమం పీస్ సంస్థ ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ నిమ్మయ్య, అజీవ డైరెక్టర్లు అరుణ, స్వరూప, మౌనిక, అనురాధ, 60 మంది మహిళా రైతులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## నాణ్యతలేని సిసి రోడ్డు పనులు

### పగుళ్ళతో నెర్రెలు బారుతున్న వైనం

ఇనుగుర్తి,మార్చి 19, (ప్రభాతవార్త)



ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు లక్షలాది రూపాయలతో మండల కేంద్రంలో చేపట్టిన సిసిరోడ్లు నాణ్యత లేకుండా వేయడంతో రోడ్లువేసిన తడిఆరకముందే రోడ్లు పగుళ్ళు ఎర్పడి,నెర్రెలు బా రుతున్నాయని,పనులపై అధికారుల పర్యవేక్షన లేదని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నార ు.మండల కేంద్రంలో వేసిన సిసి రోడ్లలో ఏ ఒక్కటివికూడ ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యతతో రోడ్డువేయడం లేదని ఆరోపిస్తున్నారు.నాణ్యాతలేని రోడ్డుకు నిదర్శనమే సోమవారం రాత్రి గట్టిగొర్ల వెంకన్న ఇంటినుండి మెతుకు కోంరయ్య ఇంటివరకు,యాటకాని యాకయ్య ఇంటినుండి గాండ్ల శ్రీను ఇంటివరకు వేసిన రోడ్లు పగిలిన నెర్రెలు బారాయని ప్రజలు ఆగ్రహం వ్యక్తం సంబందిత గుత్తెదార్లు,అధికారులపై కన్నెర్ర చేస్తు బాదితులపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## కుటుంబానికి ఆర్థిక సహాయం

ఇనుగుర్తి,మార్చి 19, (ప్రభాతవార్త)



మండల కేంద్రంలోని షబ్బీర్‌అలీ ఇటీవల చతీష్‌గఢ్ రాష్ట్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే.కాగ మృతుని చిన్ననాటి 10వ తరగతి తోటి స్నేహితులు రూ.30వేలు ఆర్థిక సహాయంగా కుటుంబానికి మంగళవారం అందచేశారు.ఈ కార్యక్రమంలో సతీష్,వెంకటేష్,శ్రీకాంత్,భాను ప్రకాష్,వినోద్,అశోక్,శ్రీను,మధు,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ ఫ్లెక్సీలు తొలగింపు

మోటకొండూర్ (ప్రభాతవార్త):

మోటకొండూర్ పార్లమెంట్ ఎన్నికల కోడ్ నేపధ్యంలో మోటకొండూర్ మండల కేంద్రంలోని ప్రధాన రహదారుల్లో గ్రామాలలో ఫ్లెక్సీలు వాల్ పోస్టర్లను గ్రామపంచాయతీ సిబ్బంది తొలగించేశారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే ఎన్నికల కోడ్ ఎవరైనా ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎన్నికల అధికారులు తెలిపారు. రాజకీయ పార్టీ నేతలు సహకరించాలని కోరారు.



# గూడూరు అంగడిలీజు మళ్లీ వాయిదా

## రెండవసారి కూడా రాని మద్దతు ధర

*గూడూరు, మార్చి 19, ప్రభాతవార్త*

గూడూరు అంగడి లీజు ఖరారు కొరకు ఏర్పాటు చేసిన పెసా గ్రామసభ రెండవసారి కూడా వాయిదా పడింది. ప్రభుత్వ మద్దతు ధర కన్నా తక్కువ మొత్తాన్ని లీజులో పాల్గొన్న వారు కోడ్ చేయడంతో ప్రత్యేకాధికారి శ్వేత గ్రామసభను వాయిదా వేసారు. గూడూరు గ్రామపంచాయతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంగడి ఈ ఆర్థిక సంవత్సరపు లీజు గడువు ఈనెల 31న ముగుస్తున్న క్రమంలో వచ్చే ఆర్థిక సంవత్సరానికి అంగడిని లీజుకు ఇచ్చేందుకు తొలుత ఈనెల 15న పెసా గ్రామసభ నిర్వహించారు. నిబంధనల ప్రకారం 31 మంది స్థానిక గిరిజనులు అంగడి లీజు కొరకు డిపాజిట్లు చేసి పోటీలో నిలిచారు. ఆరోజు కూడా వీరిలో అత్యధికంగా 13.05 లక్షలకే లీజు మొత్తం చెల్లించేందుకు ముందుకొచ్చారు. ఈ మొత్తం ప్రభుత్వ మద్దతు ధరకన్నా తక్కువగా ఉన్నందున అంగీకరించేది లేదంటూ అధికారులు లీజు ప్రక్రియను వాయిదా వేసారు. అప్పటికే లీజులో పాల్గొనేందుకు వచ్చిన వారంతా ఒక అంతర్గత ఒప్పందానికొచ్చి 26 మంది తమ డిపాజిట్లు తిరిగి తీసుకున్నారు. కాగా లీజు గ్రామసభను తిరిగి మంగళవారం గ్రామపంచాయతి కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించారు. మిగిలిన లీజుదారులు ఈ ప్రక్రియకు హాజరు కాగా రహస్య పద్ధతిలో లీజు మొత్తాలను కోడ్ చేయాలని అధికారులు కోరడంతో తాము పెట్టదలచుకున్న మొత్తాన్ని కోడ్ చేసి టెండర్ బాక్స్‌లో వేసారు. ప్రత్యేకాధికారి శ్వేత వాటిని పరిశీలించిన క్రమంలో వాంకుడోతు కటార్‌సింగ్ అనే గిరిజన లీజుదారు



రూ.13.15 లకు అత్యధికంగా కోడ్ చేసినట్లు గుర్తించారు. అయితే ఈ సారి కూడా మద్దతు ధర రాని కారణంగా ఈ లీజును అంగీకరించేది లేదని, మరోసారి గ్రామసభ నిర్వహిస్తామని ప్రకటించిన ప్రత్యేకాధికారి సభను మరోరోజుకు వాయిదా వేసారు. ఆరోజు కూడా సరైన లీజు ధర రాకపోతే తుదపరి చర్యలకై ఉన్నతాధికారులకు నివేదిస్తామని ప్రత్యేకాధికారి స్పష్టం చేసారు. ఈ గ్రామసభలో పెసా ఉపాధ్యక్షుడు దారావత్ కిషన్, ప్రధాన కార్యదర్శి అయిలబోయిన సమ్మక్క, పంచాయతి కార్యదర్శి భీమానాయక్ పాల్గొన్నారు.




# ఎస్ఎస్‌టి చెక్‌పోస్టును తనిఖీ చేసిన డిఎస్పీ



*గూడూరు, మార్చి 19, ప్రభాతవార్త*

పార్లమెంటు ఎన్నికల కోడ్ నేపథ్యంలో మండలలోని భూపతిపేట వద్ద ఏర్పాటు చేసి నిర్వహిస్తున్న ఎస్ఎస్‌టి చెక్‌పోస్టును మానుకోట డిఎస్పీ తిరుపతిరావు మంగళవారం రాత్రి తనిఖీ చేసారు. ఈ సందర్భంగా చెక్‌పోస్టు దగ్గర వాహనాల తనిఖీకి సంబంధించి నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించారు. చెక్‌పోస్టు వద్ద విధులు నిర్వహించే పోలీసు, పోలీసేతర సిబ్బందికి, స్థానిక పోలీసు అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేసారు. ఈ కార్యక్రమంలో సిఐ బాబురావు, ఎస్ఐ నగేష్ పాల్గొన్నారు.

# ముగిసిన ఇజిఎస్ సామాజిక తనిఖీ ప్రక్రియ

## కోడ్ నేపథ్యంలో ఓపెన్ ఫోరం రద్దు

## వెలుగుచూసిన తప్పిదాలపై చర్యలు

*గూడూరు, మార్చి 19, ప్రభాతవార్త*

గూడూరు మండలంలో ఉపాధిహామీ పనులపై చేపట్టిన సామాజిక తనిఖీ ప్రక్రియ చివరి అంకం మంగళవారం నాటితో ముగిసింది. మండలంలో గత ఆర్థిక సంవత్సరం రూ.6.90 కోట్ల వెచ్చించి చేపట్టిన ఉపాధిహామీ పనులపై ఈనెల 10 నుండి గ్రామాల వారీగా మూడు దశల్లో తనిఖీ బృందాలు పర్యటించి వివరాలు సేకరించాయి. గ్రామాలలో చేపట్టిన వివిధ పనులకు సంబంధించి సమాచారాన్ని సేకరించిన అనంతరం ఈ నెల 18 నుండి మండలస్థాయి సమీక్షావేదిక నిర్వహించారు. పార్లమెంటు ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో ముందుగా ప్రకటించిన విధంగా ప్రజావేదికను రద్దు చేసిన అధికారులు ఇన్నర్‌ఫోరం నిర్వహించారు. స్థానిక ఐకెపి కార్యాలయం వద్ద రెండు రోజుల పాటు కేవలం అధికారుల సమక్షంలో ఈ సమీక్ష నిర్వహించగా 39 గ్రామపంచాయతీల నుండి సమర్పించిన తనిఖీ నివేదికల ప్రకారం ఉపాధి పనులకు సంబంధించి పలు అవకతవకలను




గుర్తించిన ఎపిడి శాంతాకుమారి సంబంధిత అధికారులు, సిబ్బంది నుండి రికవరీకి ఆదేశించారు. ఇజిఎస్ ఎపిఓ, టిఎలు, ఆపరేటర్లు, పంచాయతి కార్యదర్శుల నుండి దాదాపు రూ.7 లక్షల మేర రికవరీలకు ఆదేశించినట్లు తెలిసింది. అయితే సామాజిక తనిఖీ నివేదికల తుది వివరాలను అధికారులు మీడియాకు వెల్లడించలేదు. ఈ సమీక్షా వేదికలో ఎపిడి శాంతకుమారితో పాటు అంబుడ్స్‌మన్ ఆదం, ఎస్ఆర్‌పి మహేష్, ఎంపిడిఓ వీరస్వామి, ఎపిఓ బన్సీలాల్, మన్మోహన్‌రెడ్డి, విజిలెన్స్ అధికారులు పాల్గొన్నారు.

# నేడు ఎక్సైజ్ కార్యాలయంలో వాహనాల వేలం

*గూడూరు, మార్చి 19, ప్రభాతవార్త*

గూడూరు ఎక్సైజ్ స్టేషన్‌లో వివిధ కేసుల నేపథ్యంలో సీజ్ చేసి ఉంచిన వాహనాలను ఈనెల 20న బహిరంగ వేలం వేస్తున్నట్లు సిఐ భిక్షపతి తెలిపారు. పలు కేసుల్లో సీజ్ చేసిన ఒక లారీ, వ్యాన్, టవేర, టాటా మాక్సిమో, బొలెరో గూడ్స్ వాహనంతో పాటు పలు ద్విచక్రవాహనాలకు వేలం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తిగల వారు వేలం పాల్గొనవచ్చని, వీరు ఒకో వాహనానికి వేరు వేరుగా ఇఎండి చెల్లించాలని సిఐ తెలిపారు.

# అక్రమ రవాణా చేస్తున్న పిడిఎస్ బియ్యం పట్టివేత

## బియ్యం, ట్రాలీ వాహనం సీజ్

*గూడూరు, మార్చి 19, ప్రభాతవార్త*

పిడిఎస్ బియ్యం బస్తాలను అక్రమంగా రవాణా చేస్తున్న ట్రాలీ వాహనాన్ని మండలంలోని గుండెంగ ప్రాంతంలో మంగళవారం పట్టుకొని కేసు నమోదు చేసినట్లు సిఐ బాబురావు, ఎస్ఐ నగేష్‌లు తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి గ్రామానికి చెందిన గుగులోతు బాలు ఓ ట్రాలీ వాహనంలో 45 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. బియ్యంతో పాటు ట్రాలీ వాహనాన్ని సీజ్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించడం జరిగిందని, బాలును అదుపులోకి తీసుకొని అతనిపై కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు.



# టిఎంహెచ్‌పిఎస్ సోషల్‌మీడియా చైర్మన్‌గా షేక్ షాహిద్

*కేసముద్రం, మార్చి 19, ప్రభాతవార్త*




తెలంగాణ రాష్ట్ర ముస్లిం హక్కుల పోరాట సమితి (టిఎంహెచ్‌పిఎస్) సోషల్‌మీడియా చైర్మన్‌గా మండలంలోని అర్పనపల్లి గ్రామానికి చెందిన షేక్ షాహిద్ నియామకమయ్యారు. ఈమేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎంఎ అజీమ్ నియామక ఉత్తర్వులను షాహిద్‌కు అందజేసారు. తన నియామకానికి సహకరించిన సమితి నేతలకు షాహిద్ కృతజ్ఞతలు తెలిపారు.

# మెసెంజర్ల సమస్యలు పరిష్కరించాలి

*కేసముద్రం, మార్చి 19, ప్రభాతవార్త*



మండల విద్యావనరుల కేంద్రాల్లో పని చేస్తున్న మెసెంజర్ల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్లు మెసెంజర్ల సంఘం రాష్ట్ర కార్యదర్శి బానోతు భిక్షపతి తెలిపారు. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డిని మంగళవారం కలిసి వినతి పత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు. చాలీచాలని వేతనాలతో గత ఇరవయ్యేళ్లుగా పని చేస్తున్న మెసెంజర్లకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, మెసెంజర్ల సర్వీసులను రెగ్యులరైజ్ చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. దీనికి సానుకూలంగా స్పందించిన నరేందర్‌రెడ్డి మెసెంజర్ల సమస్యలను ప్రభుత్వ ధృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చారని భిక్షపతి తెలిపారు.

# అనుమానాస్పద లావాదేవిలను గుర్తించాలి

-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

మహబూబాబాద్,మార్చి19,(ప్రభాతవార్త

జిల్లాలో బ్యాంకు ఖాతాదారుల అనుమానాస్పద లావాదేవిలను బ్యాంకర్లు గుర్తించాలని ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. మంగళ వారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బ్యాంకు ఖాతాల్లో రూ.50లక్షల నుండి 10లక్షల మధ్య లావా దేవీలు జరిగితే కచ్చితంగా రషీదు ఉండాలన్నారు. 10లక్షల పైన లావా దేవీలు ఉంటే ఆదాయపన్ను శాఖ పరిధిలోకి వెళ్తుందని చెప్పారు. జిల్లాలో ఏటిఎంలలో డబ్బులు నింపేందుకు వచ్చే సెక్యూరిటి వ్యాన్‌లను ఎప్పటి కప్పుడు పర్యవేక్షించాలన్నారు. ఏజెన్సీలు పెద్దమొత్తంలో డబ్బులు తరలించాలంటే తెలంగాణ సీఈఓ నుండి అనుమతి తప్పనిసరిగా ఉండాలన్నారు. అలాగే ప్రతిరోజు క్యాష్ డిపాజిట్ వివరాలను నమోదు చేయాలని ఆదేశించారు. అంతకు ముందు కలెక్టరేట్ ప్రధాన సమావేశమందిరంలో డిప్యూటి ఎన్నికల అధికారి, అధనపు కలెక్టర్ లెనిన్



వత్సవ్‌టోప్పో, డేవిడ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులతో జిల్లా ఎన్నికల అధికారులతో పోస్టల్ బ్యాలెట్, హోం ఓటింగ్, ఎన్నికల విధులలో వివిధ ఎమర్జెన్సీ డిపార్ట్‌మెంట్‌ల ప్రాముఖ్యత తదితర అంశాలపై మాస్టర్ ట్రైనర్ రాముతో శిక్షణ తరగతులు నిర్వ హించారు. ఈ సమావేశంలో జిల్లా అడిషనల్ ఎస్పి చెన్నయ్య, ఎల్డియం ఆర్.సత్యనారాయణమూర్తి, బ్యాంకర్లు, ఎలక్షన్ సూపరింటెండెంట్ పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆదేశాలు బేఖతర్

మొదటి పేజి తరువాయి :

రాష్ట్ర ప్రభుత్వం ఎండ వేడిమి దృష్ట్యా ఈ నెల 15 నుండి రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 12.30గంటల వరకే ఒక్కపూట బడులు నిర్వహించాలని ఆదేశాలు జారీచేశారు. కాని మహబూబాబాద్ జిల్లాలోని ఓ ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘిస్తూ ఉదయం 8గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు పాఠశాలను నిర్వహిస్తుంది. దీంతో విద్యార్థులు తరగతి గదిలో ఎండవేడిమి తట్టుకోలేక ఉక్కిరిబిక్కిరి అయిపోతున్నారు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలు ఎండకు తట్టుకోలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోతున్నారు. ప్రస్తుతం పదొవ తరగతి పరీక్షా కేంద్రాలు ఉన్న పాఠశాలల్లో మాత్రమే మధ్యాహ్నం సమయంలో పాఠశాలను నిర్వహించుకోవచ్చని నిబంధన ఉందని కాని ఏ పరీక్షా కేంద్రం లేని కొన్ని ప్రైవేట్ పాఠశాలలు యదేచ్ఛగా తమ పాఠశాలలను కొనసాగిస్తూ విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఇది ఇలా ఉంటే ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు తమకు యాజమాన్యం ఒక్కపూట కూడా మాకు సెలవు ప్రకటించకుండా వెట్టిచాకిరి చేయిస్తున్నారని ఆరోపిస్తున్నారు.



అయితే అంతా జరుగుతున్నా పట్టించుకోకపోవడానికి యాజమాన్యానికి సంబ ంధిత జిల్లా అధికారులకు మధ్య ఉన్న సత్సంబంధాలే కారణం అంటున్నారు. ఇప్పటికైనా ఎండవేడిమి దృష్ట్యా సంబంధిత పాఠశాలలో ఒంటిపూట బడులు నిర్వహించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘించిన ప్రైవేట్ పాఠశాలపై చర్యలు ఉంటాయా..!

## పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

పదవతరతి పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని జంగేడు ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి పరీక్షా సరళిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. జిల్లా పదవతరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయని పరీక్షా కేంద్రంలో వైద్య శిబిరం, త్రాగునీరు, మౌళిక సదుపాయలు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ పరీక్ష కేంద్రంలో 210 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 209 మంది హాజరయ్యారని, ఒక విద్యార్థి మరణించారని తెలిపారు. వేసవి ఎండల దృష్ట్యా విద్యార్థులు ఏదేని అస్వస్థతకు గురైన తక్షణమే వైద్య సేవలు అందించేందుకు ఓఆర్ఎస్, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఎలాంటి మాల్ ప్రాక్టీసులకు అవకాశం ఇవ్వకుండా పకడ్బందిగా నిర్వహించాలని అన్నారు. పరీక్షా పత్రాలు, జవాబు పత్రాల రవాణాలో పోలీస్ ఎస్కార్ట్ తో చేయాలన్నారు. జవాబు పత్రాలు తరలింపుకు తహసీల్దార్, ఎంపిడిఓల క్లోస్ట్ వాహనంలో తరలించాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు,



ఎలక్ట్రానిక్ వస్తువులు, వాచీలు, కాలి క్యూలేటర్లు అనుమతించొద్దని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లోకి విద్యా ర్థులతో పాటు, సిబ్బందిని నిశిత పరిశీలన తదుపరి తర్వాతనే అనుమ తించాలని ఆయన తెలిపారు. జిలా వ్యాప్తంగా 3547 మంది విద్యార్థులు పదవతరగతి పరీక్షలు వ్రాస్తున్నారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 20 పరీక్షా కేంద్రా లు ఏర్పాటు చేశామని, పరీక్షలు నిర్వహణ పర్యవేక్షణకు 20 మంది చీఫ్ సూప రింటెండెంట్లు, 20 మంది డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు, 20 మంది సిట్టింగ్ స్క్వాడ్లు, 240 మంది ఇన్విజిలేటర్లను నియమించడం జరిగిందని తెలిపారు. ముగ్గురు సెంటర్ కస్టోడియన్లు, ఇద్దరు రూట్ ఆఫీసర్లు, రెండు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రామ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:

వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులోని ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను భద్రపిచిన స్ట్రాంగ్ రూమ్‌లను త్రైమాసిక తనిఖీలో భాగంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ వివిధ రాజకీయా పార్టీల ప్రతినిధులతో కలిసి మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు స్ట్రాంగ్ రూములలో భద్రపరిచిన ఈవీఎంలను వాటికి సంబంధించిన రికార్డులను కలెక్టర్ పరిశీలించారు. హనుమకొండ జిల్లాకు సంబంధించి స్ట్రాంగ్ రూములలో భద్రపరిచిన ఈవీఎంలను కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్స్, వివి ప్యాట్ల గురించి రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. తనిఖీల అనంతరం స్ట్రాంగ్ రూములకు రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సీల్‌వేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వెంకట్‌రెడ్డి, ఆర్డీవోలు వెంకటేష్, ఆరాయణ, తహసీల్దార్, విజయ్‌కుమార్,



భాస్కర్, కలెక్టరేట్, ఏవో సత్యనారాయణ, ఎన్నికల విభాగం నయాబ్, తహసీల్దార్లు, సతతోష్, శ్యాం, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## మిల్లర్లు వానాకాలం లక్ష్యాలను వెంటనే పూర్తిచేయాలి

మహబూబాబాద్,మార్చి19,(ప్రభాతవార్త



మిల్లర్లు 2023-24 వానాకాలంకు సంబంధించిన లక్ష్యాలను వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వానాకాలం సీజన్‌లో 56,775 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగు మతి అయిందని ఫలితంగా సిఎంఆర్ రావాల్సిన బియం 38,0390మెట్రిక్ టన్నుల లక్ష్యంగా వెంటనే పూర్తిచేయాలన్నారు. జిల్లాలో బాయిల్డ్ రైస్ మిల్లర్లు వారికి కేటాయించిన ప్రతిరోజు లక్ష్యాలను పూర్తిచేయాలని సూచి ంచారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేందర్, సివిల్ సప్లై డిఎం కృష్ణవేణి, డి.టి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## పదొవ తరగతి పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన ఎస్పి

మహబూబాబాద్,మార్చి19,(ప్రభాతవార్త



జిల్లాలో పదొవ తరగతి పరీక్షలు కొనసాగుతున్న నేపథ్యంలో రెండవ రోజు మంగళవారం జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ పలు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల పరిసరాలపై పోలీసులతో పాటుగా ఇన్విజిలేటర్లు దృష్టిపెట్టాలన్నారు. 144సెక్షన్ అమల్లో ఉన్నందున పరీక్షా కేంద్రం వద్ద ప్రజలు గుంపులుగా ఉండకూడదన్నారు. ముఖ్యంగా పరీక్షలు జరుగుతున్న సమయంలో పరీక్షా కేంద్రాల పరిసరాలను నో సెల్‌ఫోన్ జోన్‌గా పరిగణలోకి తీసుకోవడంతో పాటు చుట్టుప్రక్కల జీరాక్స్ సెంటర్‌లను మూసి వేయించాలని, సిసి కెమెరాల పరితీరుపై సంబంధిత పరీక్షా కేంద్రం అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఎస్పి తెలిపారు. ఎస్పి వెంట అధనపు ఎస్పి చెన్నయ్య, డిఎస్పి తిరుమల్‌రావు, సిఐ పి.దేవేందర్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## పార్టీ మారడం అనే ప్రచారం బూటకం

-మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

పార్టీ మారుతున్నా అంటూ వస్తున్న ప్రచారాలు వట్టి బూటకమని బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ సారథ్యంలోనే ప్రజాసేవలో ముందుంటానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మంగళవారం వర్ధన్నపేట నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్‌ను వీడిన ప్రతి ఒక్కరు వ్యక్తులుగానే పోతారని, ఎన్నికల్లో వచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ అమలు చేయలేదని, భారాస పార్టీ ప్రజల పక్షా పోరాడు తుందన్నారు. బడా భాయ్ చోటా భాయ్ ఇద్దరు ఒకటయ్యారన్నారు. తప్పుడు పని చేసినోళ్లు మాత్రమే పార్టీలు మారుతున్నారన్నారు. నేతలు పార్టీ మారినా... కార్యకర్తలు పార్టీ మారలేదు. ఎన్నికల కోసమే కాంగ్రెస్ పార్టీ డ్రామాలు చేసిందన్నారు. రేవంత్‌రెడ్డి, బ్లాక్మెయిల్ రాజకీయాలు చేస్తు న్నారు. కార్యకర్తలంతా ధైర్యంగా ఉండాలి. పార్టీ పటిష్టత కోసం పనిచే యాలన్నారు. భారాస వరంగల్ ఎంపి అభ్యర్థిని గెలిపించాలన్నారు. పార్టీ మార్పుపై జరుగుతున్న ప్రచారం అవాస్తవం. పార్టీ మారే ప్రసక్తే లేదన్నారు.

